# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*





**TFAS, C/O Dr. Bhavaraju**
**1061 VAIL ROAD**
**PARSIPPANY, NJ 07054**


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ

**BALABHARATI CULTURAL CENTER**
103 TIMBER OAKS ROAD
EDISON, N.J. 08820

**Address Correction Requested**


**AUGUST 1992** /4

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

# ఊహించని ఉత్తరం

ప్రొదయం పది గంటల సమయం రోజూ లాగే ఆ రోజూ అన్ని వీధుల్లోనూ డ్యూటీ ముగించుకొని శ్రీనివాసనగర్ కాలనీ లోకి ప్రవేశించాడు గోపి. అతనా వీధి పోస్ట్‌మన్. ఇంటర్ డిస్టింక్షన్‌లో పాసయ్యాడు బియస్సీ చదివాడు. డిగ్రీ హోల్డరయి పోస్ట్‌మన్‌గా రావడం బాధనిపించినా ఇంటి ఆర్థిక పరిస్థితి చూసి యీ ఉద్యోగంలో చేరాడు.ఎంతైనా "సంథింగ్ యీజ్ బెటర్ దేన్ నథింగ్" అని మనసును సమాధానపరుచుకున్నాడు.

వరుసగా ప్రతి ఇంటిముంధూ సైకిలాపి లెటర్స్ ఇస్తూ వస్తున్నాడు. ఆరవ నెంబర్ ఇల్లది. సుమారు పద్దెనిమిదేళ్ళ అమ్మాయి గేట్లో నించుని వుంది ఆకుపచ్చని పావడా. నారింజరంగు వోణీ. పచ్చని రవిక వేసుకొని వుంది ఆ కళ్ళలో ఏదో ఆకర్షణ.పలుచని చెంపలు గులాబిరంగు పెదవులు ఓహ్ ..ఏదో అపురూపసౌందర్యం మిళితమైవుంది ఆమెలో. గోపీ కనపడగానే ఆ కళ్ళల్లో వింత ఆనందం చిందులేసింది. ఆత్రత కనిపించింది. ఆ ఆత్రం చూసి నవ్వుకున్నాడు గోపి. వారి అడ్రస్‌కి ఏమైనా వున్నాయా అంటూ వెదికాడు ఊహూ.... ఏవీలేవు. ఏమీ చెప్పకుండానే ముందుకెళ్ళిపోయాడు సైకిల్ నడిపించుకుంటూ.

అతను డ్యూటీలో యీ వీధికి మారిన నెల నుంచి రోజూ ఇంచుమించు ఇలాగే జరుగుతోంది. అతి ఆంక్షయిటీతో ప్రతి ఒక్కరూ ఎదురుచూసే విషయం ఇదొక్కటే నవ్విస్తుంది గోపీకి. కాని అందరికీ తెలుసు. రోజూ క్రమం తప్పకుండా తమ పేర ఉత్తరాలు రావని. కాని ఆ ఎదురు చూడడం మాత్రం మానరు.

ఉదయం పది గంటలు కావడం. వీధిలో సైకిల్ బెల్ వినిపించడమూ రెండూ అందరి కళ్ళనీ. ధ్యానాన్ని వీధి వాకిలివైపు మరలుస్తాయి. మరికొందరు ఆత్రం. ఉత్సాహం పట్టలేక గేట్లోనే నిలబడతారు. ఉత్తరం పోస్ట్‌మన్ ఇచ్చేదాకా ఆగలేక ఇంచుమించు లాక్కుంటున్నట్లు తీసుకుంటారు మరికొందరు గేట్లోకి ఇంట్లోకి పచార్లు చేస్తూంటారు ఈ విధంగా తల్లిదండ్రుల్ని కొడుకులతో కూతుర్లతోనూ స్నేహితుల్ని భార్యాభర్తల్ని కలిపే యీ వుద్యోగం పట్ల గౌరవభావం కలిగేది గోపీకి. తన రాకకు వారంతా ఎదురు చూస్తూంటే ఎంతో గర్వంగా ఫీలయ్యేవాడు.

కాని ఆ ఆనంద కలర్ మేడ దగ్గరికి రాగానే అందులోని పోర్షన్లలో 6వ నెంబర్ ఇంటి దగ్గరికి రాగానే ప్రాణం ఉసూరుమంటుంది. కారణం ఆ అమ్మాయి రోజూ అలా ఎధురు చూస్తూనే వుంటుంది తను వచ్చే సమయానికి అయినా ఏ రోజూ ఉత్తరం వారికి రాదు. కనీసం ఆమెపేరున. మరి ఆమె సహనాన్ని ఎవరు పరీక్షిస్తున్నారో, తల్లిదండ్రులో. అన్నదమ్ములో. స్నేహితురాలో.వదినలో లేక లేక.ఉత్తరం వ్రాస్తాను....వ్రాస్తానని ఊరించే బాయ్ ఫ్రెండో ఆమెకే తెలియాలి. లేక ఎవరూ వ్రాయరని తెలిసీ ఉబుసుపోకకి నిలబడి వుంటుందా. ఏమో! ఏదో చిలిపి ఊహ వచ్చిందతనిలో....అవునా....తనని చూడటానికి తను వచ్చే సమయానికి అలా నిలబడివుంటుందా....యువకుడు.... కాస్త ఎర్రగా. సన్నగా ఉన్నానా. నో.... నో.. వీల్లేదు. తన కోసమే అయితే తను కాలనీ దాటేదాకా అక్కడే వుండాలిగా. అలా వుండదు. తను వారిల్లు దాటగానే లోపలికి వెళ్ళిపోతుంది.అదీనిరాశగానిరుత్సాహంగా!'

ఆ రోజూ అంతే ప్రక్కింటి వారికిచ్చి వెళ్ళిపోతున్న గోపీని చూసింది. ఆ కళ్ళలో ఆశ. ఆత్రం. అతను ఓరగా ఓ క్షణం చూసి. ఉత్తరాల్ని గబగబా వెదికాడు. అతను వెదికినంతసేపూ ప్రాణం ఉగ్గబట్టుకొని వేచి చూసింది. ఉంటే పైకి తీసిచ్చేవాడు. లేవు రాలేదు. తనకు వ్రాసేవాళ్ళెవరూ లేరు. అయి యీ ఎదురు చూపులు మాత్రం మానుకోలేదు. ఎవరైనా వ్రాస్తారనే ఆశతో. కాని ప్రతిరోజూ నిరాశే. అతను లేవనడానికి తలెత్తి చూసేసరికి ఆ అమ్మాయి లేదు. ఎప్పుడు లోపలికెళ్ళిపోయిందో.

ఆ రోజు సోమవారం. వర్క్ చాలా వుంది. అతను నెమ్మదిగా డెలివరీ చేస్తున్నాడు. పదకొండు గంటలయింది. పచ్చ మేడ. ఆరవ నెంబర్ ఇల్లు గేట్లో ఆ అమ్మాయి. షరా మామూలే. ఆ రోజు ఆ కాంపౌండ్‌లో ఎవరికీ ఉత్తరాలు రాకపోవడంతో సైకిలు ఆపవలసిన అవసరమే లేకపోయింది. వెనక్కి తిరిగి ఆ అమ్మాయిని చూడాలనిపించింది. కాని సభ్యత వెన్నుతట్టి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

గోపి మరీ మరీ ఆలోచించాడు. ఈ రోజుతో యీ కాలనీ డ్యూటీ అయిపోతుంది. మళ్ళీ ఎప్పుడొస్తాడో అందుకే దృఢ నిశ్చయానికొచ్చాడు.

* * * *

ఆ అమ్మాయి ఆ రోజు తలంటిపోసుకుంది. వదులుగా రెండు జడలు కళ్ళనిండా కాటుక. చిన్న బొట్టు. నీలి రంగు బట్టల్లో చాలా అందంగా వుంది. గోపి తమ గేటు వద్ద సైకిల్ దిగగానే వరండా నుంచి రెండంగల్లో గేట్లోకి వచ్చింది. కాని అంతలోనే నిరాశ. 'తనకెవరు వ్రాస్తారు. రోజూ ఉన్న అనుభవమే కదా!' అనుకొని వెనుదిరగబోయింది.

'పోస్ట్' వినరావడంతో వెనక్కితిరిగింది. తనకేనా అన్న ప్రశ్న ఆ కళ్ళలో.అదేమీ గమనించకుండా అతను కవర్ అందించాడు. తీసుకొని ఉత్తరంపై అడ్రస్ చూసింది. ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయ్యాయి. ఆప్యాయంగా కవర్‌పై తన అడ్రస్‌ని తడిమింది. పరవళ్ళు త్రొక్కే సంతోషం ఆపుకోవటానికి ఆమెకి సాధ్యం కాలేదు. ఎన్నాళ్ళకి తనకి ఉత్తరం? అబ్బ ఏమిటీవింత... ఉత్తరం ఇచ్చాక ఆ కళ్ళలో వెలుగు చూడాలన్నట్లు ఉత్తరాలకట్టలో ఏదో వెదుకుతున్నట్లు నటిస్తూ అరక్షణం పరిశీలించాడు. కోటికాంతుల ఆనందం. హుషారు ఇన్నాళ్ళకు తన పేర ఉత్తరం వచ్చినందుకు కృతజ్ఞతతోనూ సంతోషంగాను చూసింది. అప్పుడే తలెత్తినట్లు చూసి చిన్నగా నవ్వి నవ్వకుండా చిరునవ్వు నవ్వి వెళ్ళిపోయాడు గోపి.

లోపలికి పరుగున వెళ్ళిపోయింది. మంచంపై వాలి కవరు విప్పింది.

ఉమగారూ!

నమస్తే. ఎవర్తీ అపరిచిత దస్తూరీ. సంతకం అనుకుంటున్నారా. నేను మీకు బాగా తెలుసు. అఫ్‌కోర్స్ గుర్తించి వుండరు.మీరు మాత్రం నాకు సుపరిచితులే. ఆ పరిచయం పురస్కరించుకునే ఈ ఉత్తరం వ్రాస్తున్నా. లోకంలో కొందరికి ఏదైనా పని చేస్తూంటే దాని రిజల్ట్ తెలుస్తూనే వుంటుంది. అయినా ఆ పని చేయడం మానరు. ఫరెగ్జాంపుల్ మీకు ఉత్తరం వ్రాసేవారున్నారో లేరో, ఉన్నా తాత్సారం చేస్తున్నారో తెలియదు, ఏ రోజూ ఉత్తరం రాకున్నా. మీరు మీ వీధి పోస్ట్‌మన్ వచ్చేసరికి రోజూ ఎదురు చూస్తుంటారు. ఆ సమయాన మీ కళ్ళలో ఆశ. ఆత్రుత. అది గమనించగల అవకాశం నా ఒక్కడికే ఉంది. ఎలాగంటారా? మీ పోస్ట్‌మన్‌ని నేనే కనుక. ఆశ్చర్యపోతున్నారా? అవును నేనే. గోపాల్‌ని. నా మూలంగా ఏ ఒక్కరూ బాధపడ్డం నేను చూడలేను. పరోక్షంగా మిమ్మల్ని నిరుత్సాహపరుస్తున్నాననిపించింది. నే డ్యూటీలో చేరాక నా చేతిమీదుగా ఏ రోజూ మీకు ఉత్తరం రాలేదు. ఇదివరకున్న పోస్ట్‌మన్ ద్వారా మీ వాళ్ళ ఉత్తరాలు అందేవేమో! క్రొత్త పోస్ట్‌మన్‌ని తిట్టుకుంటూండేవారేమో! అందువల్ల ఇది వ్రాస్తున్నా. సాహసం చేశాననుకుంటే క్షమించండి.

నేను బి.ఎస్‌సి. పాసయ్యాను. ఏ ఉద్యోగం లేక తిరిగే నాకు డిగ్రీ తిండి పెట్టకపోయినా డిస్టింక్షన్ ఇంటర్ యీ ఉద్యోగం ప్రసాదించింది. ముందు ముందు ప్రాస్పెక్ట్స్ వుంటాయని చేరిపోయాను. మొదట్లో కాస్త నిరుత్సాహపడ్డా. మీ పేరెలా తెలిసిందనుకుంటున్నారా. మొన్న గేట్లో మీరు నిలబడివుంటే మీ అమ్మగారనుకుంటా మిమ్మల్ని పేరుపెట్టి పిల్చారు. విన్నాను. యీ సాహసం చేశాను. అన్నట్లు నాకు మరో ఉద్యోగం వచ్చింది ఇంతకన్నా మంచిది. ఇక వెళ్ళిపోతున్నా. రోజూ మీ నిరాశ.నిస్పృహ గమనించాను. మీకు ఉత్తరాలు తరచు అందుకోవాలని ఆశ వుంటే ఓ పని చెయ్యండి. నాకు కలం స్నేహం అంటే చాల ఇష్టం. లెటజ్ కంటిన్యూ దిస్ లెటర్స్ బిజినెస్. ఓన్లీ ఐఫ్ యు ఆర్ ఇంట్రెస్టెడ్. మీ కభ్యంతరం లేకపోతేనే.

నా అడ్రస్ క్రిందనే వుంది. ధైర్యం చేశాననుకుంటే 'సారీ' మరోసారి ఆలోచించుకుని సమాధానం వ్రాయండి. ఉండనా....ఇక.

మిత్రుడు

—గోపి

—అరుంధతి


Jewels India Jewels Inc.
Kohinoor Diamonds AT SAM & RAJ

The Trendsetters in diamond & gold jewellery
NUMBER ONE IN GOLD BUSINESS
24 KT. BANGLES
CHAINS AND KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL~JADE PEARLS ETC
GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS
In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
We Trust And Respect Your Word, Why Go Somewhere Else?
Do Not Settle For Less—Buy The Best
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

# తెలుగు జ్యోతి

**********************************
సంపుటి: 9 ఆగస్టు 1992 సంచిక: 8
**********************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


## మామాట

ఈ సంచికలో 26,27 పేజీలలోని కథ ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తోంది. ఇందులోని నాయకి తనకు యవ్వనంలో తెలిసే జరిగిన వివాహం వల్ల అంతా మేలే జరిగిందని ఒక ప్రక్క చెపుతూనే, మరో-ప్రక్క ప్రేమవివాహం చేసుకొనుంటే తన జీవితం మరో విధంగా పరిణమించేదే-మోనన్న ఊహకు స్థానమిస్తున్నది. కొన్ని సంవత్సరాలు సంసారసుఖం అనుభవించిన తరువాత, పిల్లలు పెద్దవాళ్ళయిన తరు-వాత, దైనందిన జీవితం సాఫీగా సాగి-పోతున్నప్పుడు, , మిగిలిపోయిన జీవితంలో యింకా ఏదో సాధించలేకపోతున్నాననే నిస్పృహ, ఎవరో ఏదో చేసారనే ఆంధో-ళన, ప్రక్కవారి జీవితవిధానాలు పచ్చగా కనిపించడం, సంఘంమీద, సంఘీయుల మీద కసి అన్నీ ఏర్పడడం సహజమైన పరిణామాలే. దీన్నే అంటారు Middle Age Syndrome అని. ఇవన్నీ వయస్సు పైబడుతున్నకొద్దీ, దగ్గర అనుకున్నవా-ళ్ళందరూ ఎవరి పనుల్లో వాళ్ళుండి-పోయి, స్నేహబలగం తగ్గిపోయి ఒంట-రితనం ఏర్పడడం సహజ పరిణామమే. అంతమాత్రం చేత మనవివాహపద్ధతులు బాగులేవనడం సమంజసం కాదు. ఈ పరిణామాలు, ప్రేమవివాహం చేసుకున్నా, భార్యభర్తలు అన్యోన్యంగా ఉన్నా ప్రతి వ్యక్తి జీవితంలోనూ సంభవిస్తాయి. ప్రతిజీ-వికి ఒకతోడు సర్వావస్థలందు అవసరమని నిరూపించడానికే సంఘమనీ, సంఘపద్ధ-తులనీ, సంఘరీతులనీ మన పూర్వీకులు ఏర్పరచారు. సంఘం అంటే ఒకే రకమైన పరిస్థితులు, వ్యక్తిత్వం ఉన్న-వాళ్ళందరూ ఒకచోట చేరి కలిసి-కట్టుగా ఒకరికొకరు పలువిధాలా సహా-యంచేసుకోవడానికి అనువైనచోటు అని నా నిర్వచనం. యవ్వనం రాగానే ఒక-తోడు అవసరమని పెళ్ళిచేయాలన్నారు. యుక్తవయస్కులకు అనుభవం తక్కువనే ఉద్దేశ్యంతో బహుజాగ్రత్తగా అన్నిరకాలుగా పరిశోధించి, తమ అనుభవాలను జతపరచి తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశ్యంతోనే గదా ఈ వివాహాలు ఏర్పరచేది! కానీ, కొన్ని సందర్భాలలో ఈ నిర్ణయాలలో స్వార్థం ముందుకొచ్చి బలవంతపు వివాహాలు జరపడం, అవి విచ్ఛిన్నం కావడం కూడా జరుగకపోలేదు. అన్ని వివాహవ్యవస్థలలోనూ ఒడిదుడుకులు రావడం సహజమే. ఇది బాగులేదు, అది బాగుంటుంది అని పటిష్ఠమైన నిర్ణయాలను ఏర్పరచుకోకుండా అన్ని పద్ధతులలోని బాగోగులను నిశితంగా పరిశీలించి, యితర సంఘీయుల అనుభవాలను నెమరువేసుకుని, తమవాళ్ళతో కూలంకషంగా చర్చించుకొని సకారణ నిర్ణయాలను తీసుకొనడం మంచిది. మీరేమంటారు??

కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. ఊహించని ఉత్తరం.... కథ...అరుంధతి....................3
2. మామాట..........................................4
3. From the President.. .............................5
4. దీనావనా....పాట...మంత్రవాది శ్రీరామమూర్తి ..............5
5. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ ..................7
6. ప్రాచీనకవితావైభవం...ముదిగొండ శివప్రసాద్ ...............7
7. చీకటి పడుతోంది....గేయం...డా. కేతరాజు సరోజినీదేవి.........9
8. అదే మనిషి...గేయం...నన్నపనేని రాజకుమారి ................9
9. జానకి అలుక...పాట....కనకప్రసాద్ ......................9
10. దశమగ్రహం...గేయం....ధనికొండ వెంకటేశ్వరి ..............9
11. దేవుని సంకల్పం....గేయం...చలపతి మానికొండ...............9
12. Answer to question of the month...KV Rao .......11
13. 20 questions of the month...K.V. Rao ............11
14. Answers to Quiz of July 1992...Prabha Maruvada..11
15. ఏమని పాడుదునో...వ్యాసం...భరాగో....................12,13
16. స్థితప్రజ్ఞత....గేయం....రాజ్యలక్ష్మి రంగారావు ...............13
17. గళ్లనుడికట్టు..38..బి. సరోజినీదేవి .......................15
18. భావక్షేత్రం..గేయం...పి.వి.జి ............................15
19. ఎదురుచూసిన క్షణం....కథ...తెన్నేటి సుధాదేవి..........16,17
20. Recycle Your Proteins..... V. Vemuri...............19
21. అమెరికా తల్లీ.....గేయం...పిప్పళ్ళ సూర్యప్రకాశరావు .....20,21
22. ఏం మగాళ్ళు...కథ...స్వామి .............................20
23. మంచి పాలు....గేయం... భార్గవి రావు.....................21
24. త్యాగరాజు కీర్తన...అంబారావు ...........................21
25. Matrimonials ....................................23
26. పూలబాట...కథ...పరేష్ ఎన్. దోషి.........................25
27. కర్తవ్యం....కథ...మణి బొంతల .........................26,27
28. Medicine....Poem....U.Gopala Rao.................27
29. ఆడపడుచు...కథ...విపంచి .............................29
30. గంగాతరంగాలు...పాట...తిరుమల శ్రీనివాసాచార్య..............29
31. చెల్లియో చెల్లకో...కథ...పెన్నారు పాప......................31
32. రాయల్ వుడ్...కథ...జగన్నాయకి..........................33
33. Answers to 20 Questions...K.V. Rao...............35



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


*********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


మనిషి,మదిర,మగువ
చిత్రకారుడు:

**తురగా చలం**
**బొంబాయి**

**FROM THE PRESIDENT.....**

Dear Members/Guests:

I want to inform you of my success during July in installing and using the personal version of the Telugu script program which is currently being used in Telugu Jyothi.
I am writing about it with a selfish motive ...I want some volunteers who have access to a personal computer to copy my idea, i.e. not only to buy the program but also to use it to help inputting articles received for publishing in Telugu Jyothi. My wife and I already succeeded in typing a long Telugu story and sending the file on a floppy to the Editor for printing in a proper format in Telugu Jyothi (I don't want to tell you which story we typed as we are afraid the writer may blame us if some mistakes are found!) This would provide great help in preparing Telugu Jyothi as it has been taking many hours to input Telugu script.

Keying in Telugu is a very interesting experience. Due to having neither typing experience in Telugu nor adequate formal training in breaking words (like in English language), we had difficulty in deciding where to give spaces between words. Without proper spaces, the writing becomes a long story with no breaks like the way some people talk without brakes!

We were pleased to note the nice letters received as printed on page 5 of July Telugu Jyothi. I was kidding with the Editor whether he prints only "nice" letters and throws away the critical letters. We hope that the members would write letters with constructive criticism also since we can always improve. The letters need not be only Telugu Jyothi related, but they can cover any TFAS activities including community and youth issues.

The area meeting planned in Parsippany, New Jersey on July 25 to discuss community issues did not take place. The July Telugu Jyothi arrived too late for people to respond. We had a small number of people who could have come to the meeting, but we deferred the meeting to a future date. We also thought that summer is too busy for most people, so we should have these meetings in the Fall and Winter.

One most interesting topic to discuss seems to be the marriages of our second generation. Some of us the "older" folks think about children's marriages while obviously younger parents think about younger children issues. Any thoughts you wish to share on these issues are welcome (children can express their views too).

There are a few of our members who are more senior, thinking about where to retire, etc. Again, your thoughts can be shared through letters to Telugu Jyothi.

After reading the editorial in the July issue regarding "thinking Telugu and the culture," I felt guilty in writing this column "From the President..." in English. Of course, my justification in writing this column in English has been that all our members including those who cannot read English (some advertisers, non-Telugu members, some children) should be able to read my message. Now that I have Telugu script I might try a mixed approach combining Telugu and English in the future (one thing is certain, I take a lot more time to write good text in Telugu than in English).

**Murty P. Bhavaraju**
**President-TFAS**

Note: The following members didnot give us their fowarding addresses. We would appreciate it if any of you who know them can give us their addresses: **Rao V. Gollapudi, Vijaya Gopal Kotha, Katta, K.P. Naidu, and Rallabandi Sankaram.**

---

## దీనావనా

**కానడ – ఆదితాళము**

దీనావనా దివ్యసనాతన
దీనుని దయగని దేవర బ్రోవర... **।దీనావనా।**

పాలబడితి శత్రుజాలమునారిటి
జాలిజూచి పరిపాలన సేయర... **।దీనావనా।**

కామక్రోధములు కళ్లుగప్పినవి
మదమత్సరములు మత్తిలజేసే
జాలిమాలి నీవాలసించితే
లొంగదీయునిక లోభము, మోహము... **।దీనావనా।**

మేలుకొలిపి నా మత్తుబాపరా
కనికరించి నా కనులు తెరువరా
పతితపావనా, పరమదయాళూ
నిన్నె నమ్మితిని, ఏదయ నీదయ?... **।దీనావనా।**

– మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

---

సినిమా షూటింగ్ జరుగుతోంది. ఎక్స్ట్రావేషాలు వేసే అప్పారావ్‌ని,
"మీరు ఇప్పుడు చిన్న చిన్న వేషాలు వేస్తున్నారుకదా - అదృష్టం కలిసొచ్చి, ఒక పెద్ద సూపర్ స్టార్ అయితే మీరేం చేస్తారప్పుడు ?" అని ప్రశ్నించాడు ఒక సినీ జర్నలిస్ట్.
'ఆ - ఏముంది, వెరీ సింపుల్. ఎక్స్ట్రావేషాలు మానేసి, హీరో వేషాలు వేస్తాను.'

—ఎమ్ ఫరప్రసాద్, ఇబ్రహీమ్‌పట్నం

పేపరులో పదో తరగతి పరీక్షా ఫలితాలు వచ్చాయి. దాని క్రింద గమనిక ఇలా ఉంది:
'రెండో లిస్టు త్వరలో ప్రకటిస్తాము - తొందరపడి ఆత్మ హత్యలు చేసుకోవద్దు'

—పై చంద్రశేఖరరెడ్డి, నగరి

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

## TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries
Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**

## Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

## T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(908) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

# హైదరాబాదు లేఖ – అగష్టు 1992

పదమూడు సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. గతసంవత్సరం గోదావరికి వచ్చాయి. ఈ సంవత్సరం సెప్టెంబరులో కృష్ణానదికి వస్తున్నాయి. ఈ కృష్ణాపుష్కరాలకుగాను సన్నాహాలు ప్రారంభమైనాయి. విజయవాడలో పెద్దయెత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు కోటిమంది పుణ్యస్నానాలు చేస్తారని ఒక అంచనా. రాష్ట్రంలో వర్షాలు ఓ మోస్తరుగా పడుతున్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజోలు వద్ద సహజవాయువు నిక్షేపాలు వెలికివచ్చాయి. నూతన రాష్ట్రపతిగా శంకరదయాళ్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని పి.వి. రాజనీతిలో చాణుక్యుని జ్ఞప్తికి తెస్తున్నారు. రాష్ట్రంలో నేదురుమల్లి జనార్దనరెడ్డిగారికి అసమ్మతికుంపటి బాగా పెరుగుతున్నది. రామజన్మభూమి – బబ్రీ మసీదు వివాదం మళ్ళీ దేశాన్ని కుదిపివేస్తున్నది. శివసేన అధ్యక్షుడు బాలథాకరే నాయకత్వంనుండి తప్పుకుంటానని కార్యకర్తలను బెదిరించి షాక్ట్రీట్‌మెంట్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ రెండుముక్కలుగా చీలిపోయింది. బి.జె.పి. క్రమంగా బలపడుతున్నది. షేర్ల కుంభకోణం దాదాపు ఐదువేలకోట్లకు చేరుతున్నది. కేంద్రమంత్రి చిదంబరంవంటివారు కొందరు ప్రముఖులు ఇందువల్ల రాజీనామాలు చేయవలసివచ్చింది.

సాంస్కృతికరంగానికి వస్తే కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు, కర్ణాటకసంగీత విద్వాంసుడు మహారాజపురం సంతానం అస్తమించడం కళారంగానికి తీరనిలోటు. రాజకీయనాయకులు ముక్కామల నాగభూషణం, అల్లూరి బాపినీడు, ఢిల్లీలో రేడియో వార్తలు చదివే అద్దంకి మన్నార్, తిరుపతిలో ప్రొఫెసర్ జి.నాగయ్య, 'షోలే'ఫేం హిందీనటుడు అమ్జాద్‌ఖాన్ కన్నుమూయడం బాధాకరం.

హైదరాబాదులో మంచి సాంస్కృతిక కార్యక్రమాలు కొన్ని జరిగాయి. పి.వి. నరసింహారావుగారి 72వ జయంతి, సి.నారాయణరెడ్డిగారి జన్మదినోత్సవం, ఆషాడ పూర్ణిమ, త్రిరాత్రి ఉత్సవాలు, శ్రావణమాసంలోని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చెప్పుకోదగ్గవి. ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారి జయంతి, "శ్రావణి" గ్రంథావిష్కరణ వైభవోపేతంగా జరిగాయి. విద్యాశాఖామాత్యులు పి.వి.రంగారావు, ఛీఫ్‌విప్ నన్నపనేని రాజకుమారి, పద్మభూషణ్ సి.నారాయణరెడ్డి గారలు ఇందులో పాల్గొన్నారు. ప్రముఖ సినీనటుడు స్వర్గీయ సి.ఎస్.ఆర్ జయంతికూడా హైదరాబాదులో జరిగింది. అమెరికాలోని జూలై తెలుగుసభలకు (1992 జూలై 3–5) స్థానికపత్రికలలో రావలసినంత పబ్లిసిటీ రాలేదు. కాబట్టి పబ్లిసిటీ యంత్రాంగం పటిష్టం చేసుకోవలసిన అవసరం వుంది. హైదరాబాదులో టెలిఫోన్ డైరెక్టరీ చేతికిచ్చిన నెలరోజులలోనే మళ్ళీ ఫోనునెంబర్లు మారటం చీకాకును కల్గిస్తున్నది.

సినీరంగంలో మీనా అనే తార బాగా వెలుగులోకి వచ్చింది. కె.విశ్వనాథ్‌గారు తీసిన "స్వాతికిరణం" చాలా మంచి కళాత్మక చిత్రమే అయినా ఆర్థిక విజయం పొందలేకపోయింది. వంశీరామరాజుగారు చలనచిత్రపరిశ్రమ, టి. వి. తీరుతెన్నులమీద సెమినార్లు నిర్వహించి అందరినీ ఆకర్షించారు. 'అభినందన' సాంస్కృతికసంస్థ అధినేత్రి ఇ. భవానిగారు దూరదర్శన్‌డైరెక్టర్‌గా నియమింపబడ్డ శ్రీ వడ్డాది అప్పారావుగారిని సత్కరించి అభినందనచందనం అందజేసింది.

అమెరికాలోని తెలుగువారి అందరి ఇళ్ళల్లోనూ అంకెల కాలెండర్లు కాకుండా తిథులు, నక్షత్రాలు ఉండే కాలెండర్లు ఉన్నాయనే అనుకుంటాను. ఆగష్టు 31వ తేదీ సోమవారం వినాయకచవితి వస్తుంది. పెద్ద ఎత్తున 'అవిఘ్నమస్తు' అంటూ ఉత్సవం చేసుకుంటారని ఆశిస్తాను. హైదరాబాదులో దాదాపు 30 అడుగులకుపైగా ఉండే గణేశవిగ్రహాలు చేసి వాటిని 'విసర్జన' రోజున హుస్సేన్‌సాగర్‌లో వదిలిపెడుతున్నారు. ప్రతిసంవత్సరంలాగే ఈ ఏడాది కూడా దాదాపు పదిలక్షలమంది ఆనాటి ఊరేగింపులో పాల్గొంటారని ఒక అంచనా. అమెరికాలో తెలుగుపిల్లలకు గణేశుని కథను చెప్పటంతో బాటు దానివెనుక వున్న నక్షత్రశాస్త్రవిజ్ఞానం కూడా చెపితే మన ప్రాచీనుల మేధాశక్తిమీద వారికి నమ్మకం కల్గుతుందికదూ! మళ్ళీ వచ్చేనెల కలుసుకుందాం! అందులో శరన్నవరాత్రివిశేషాలు వ్రాస్తాను. అందాకా సెలవు---

– మీ ముదిగొండ శివప్రసాద్ –జూలై 29, 1992.


చారిత్రక నవలా చక్రవర్తి
2-2-647/132B, Central Excise Colony
Hyderabad - 500 013, A.P. INDIA.


ప్రాచీనకవితా వైభవం — గాథాసప్తశతి

## స్నేహం

"చెడ్డవాళ్ళ స్నేహం
నీటిమీద వ్రాత
మంచివాళ్ళ స్నేహం
రాతిమీద గీత"

గాథాసప్తశతి: 3–725 ప్రాకృతకవి: సరలుడు

తెలుగు అనువాదం: ముదిగొండ శివప్రసాద్

మంచివాళ్ళ స్నేహం ఎన్నటికీ చెరిగిపోదనీ, చెడ్డవారి స్నేహం నిలువదనీ, ఈ నీతిశ్లోకంలో ప్రాకృతభాషలో రెండువేల సంవత్సరాలక్రితమే సరలుడు అనే తెలుగుకవి చెప్పాడు


This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308,
Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222,**
**Fax: (212) 766-0077**

**Independent Travel Services**

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

**BURGDORFF**
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

**Rajeshwer Rao**
**Kokkirala D.D.S.,**

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

రచనకు మీ చందా
పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

**Chetan Wattamwar**
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.
**Metropolitan Life**
AND AFFILIATED COMPANIES
Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## అదే మనిషి

అదే మనిషి – అదే మనిషి
కరుణతో గౌతముడవుతాడు
రౌద్రంతో రక్కసి అవుతాడు
పవిత్రతతో పరమాత్ముడే అవుతాడు
మానవుడే మాధవుడవుతాడు
అదేమనిషి – అదే మనిషి

అదే మనసు – అదే మనసు
వెన్నలా కరిగిపోతుంది
బండలా కఠినమవుతుంది
ఎండలా రగిలిపోతుంది
అద్దంలా పగిలిపోతుంది
అదే మనసు – అదే మనసు

అదే ముఖం – అదే ముఖం
నవ్వుతో పువ్వవుతుంది
శోకంతో వికలమవుతుంది
కోపంతో క్రూరమవుతుంది
ప్రేమతో వికసిస్తుంది
అదే ముఖం – అదే ముఖం

అదే నోరు – అదే నోరు
చిలుకలా పలుకరిస్తుంది
చిరునవ్వు తాండవిస్తుంది
కక్షతీరా తిట్టుతుంది
లక్షణంగా పాడుతుంది
అదే నోరు – అదే నోరు

అదే చేయి – అదే చేయి
అవసరానికి ఆదుకుంటుంది
కూటికోసం కష్టపడుతుంది
ఖూనీకైనా పూనుకుంటుంది
దేనికైనా సవాలంటుంది
అదే చేయి – అదే చేయి

– శ్రీమతి నన్నపనేని రాజకుమారి
*Hyderabad, AP*

(శ్రీమతి రాజకుమారిగారు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చీఫ్‌విప్. మన జ్యోతికని ప్రత్యేకంగా ఈ కవిత పంపించారు. తె.క.స. తరపున వారికి కృతజ్ఞతలు. ........................కి.ర.)

## చీకటి పడుతోంది

పడమటింట్లో సిగ్గుపడుతూ
వంగిపోయిన సూరీడు
తూరుపింట్లో నిద్రలేస్తూ
ఆవులించె చెందురూడు
వీళ్ళమధ్య విసిగిపోతూ
ఎర్రనైన సంధ్య పాపం
మింటివైపున కేశభారం
విచ్చుకున్నది మెల్లమెల్లగ
శూన్యమైన అందగించె
రమ్య హర్మ్యం ఆకాశం
మిటకరిస్తూ మెరుస్తున్నవి
చుక్కలవిగో వేనవేలు
మబ్బుతునకల మధ్యగా
నువు మెరుపునిచ్చిన వేసిచూడు
కిందచూస్తే ఇన్ని యెల్లలు
పైనచూస్తే ఏకమేగా!......

– డా. కేతరాజు సరోజినీదేవి
*Hyderabad, AP, India*

భావగీతిక 6:

## దశమగ్రహం

నగదు, నగలు నాణ్యాలు నింపి
కన్నకూతురిని కడుపుతీపిని – ఓ
'అయ్య' చేతిలో పెట్టి బరువు
దింపుకుంటే
కాళ్ళపారాణీ ఆరకమునుపే, కట్టిన
తోరణాలు వాడకమునువే – కన్న
బిడ్డ కొరివిమంటలకు ఆహూతి
అయినవేళ –
తెలిసింది, ఆబిడ్డను కన్నవారికి
నవగ్రహాలుకాక, తమను
ఆవహించింది ఓ
'దశమగ్రహం' అని

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, India*

## జానకి అలుక (పాట)

సంజె కెంపుల చాయ
చల్లగా వాలినది
మంజీరముల సడికి
ఎద మరుల సోలినది
ఇటు చూడవా జానకీ
తమిదీర మాటాడవా జానకీ!

మొగలిపూవుల తావి
అగరువై క్రమ్మినది
తొగరు కన్నుల సిగ్గు
తెగ జాలువారినది
మొగమాటమా జానకీ
నా చెంత తగని సిగ్గా జానకీ!

నడిరాతిరిని చీలి
చలిగాలి వీచినది
విరిజల్లులను బోలి
చిరుజల్లు విరిసినది
దరిజేరవా జానకీ
నామీద అలుకేలనే జానకీ!

నెలతేని మెయిసొంపు
వెలవెలా బోయినది
అల గౌతమీదేవి
గలగలా నవ్వినది
విననేరవా జానకీ
నాపైన అంత కినుకా జానకీ!

మరుని గాదిలి చిలుక
అరుదుపడి కూసినది
ఉదయగిరిపై రేయి
తెలవార జొచ్చినది
ఇది న్యాయమా జానకీ
నీకింత ముదిగారమా జానకీ!

–కనకప్రసాద్
*Clemson, SC*

## దేవుని సంకల్పం

కథలు వ్రాయుదురు కవులు
భావనలు వారి ఆయుధాలు...
పూజలు చేయుదురు భక్తులు
వరాలు వారి అనంతకోరికలు...
కలలు కందురు ప్రేమికులు
కలయిక వారి క్షణిక ఆరాటాలు...
స్వార్థాలు సహజం ఈ మానవులకు
ఆటలు పట్టించడం ఆ దేవుని
సంకల్పం!!

–చలపతి మానికొండ
*Flushing, NY*



# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

## Telugu Jyothi's 20 Questions of the month

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue, on one subject.
This month's subject is CHEETAH. Cheetahs have always been the oddballs of the cat world. Their high shouldered way of walking, incredible sprinting ability and gentle nature set them apart from all the other felids. A black tear line extends, like the outline of a lyre from each eye to the jaw, giving the cat a sad expression. And now here are the 20 questions:

1. What is the scientific name of cheetah ?
2. What are the physical characterstics of cheetah ?
3. Evolutionally, do cheetahs belong to big cats ?
4. How do cheetahs differ from other spotted big cats ?
5. Where do you find cheetahs (apart from zoos) ?
6. How do cheetahs differ from other big cats (both spotted and unspotted) ?
7. What is the top speed of cheetah ?
8. Are cheetahs good climbers ?
9. Do cheetahs eat "leftovers" ?
10. Do cheetahs hunt by day or night ?
11. Are cheetahs easy to tame ?
12. Which single drawback cheetah has that limits its population ?
13. To what, do scientists attribute this problem ?
14. What is the most serious consequencce of this problem ?
15. How do scientists are planning to get rid of this problem ?
16. Name some animals that have suffered this "genetic bottleneck" ?
17. What is the breeding rate of cheetahs in 'protected' areas ?
18. What are the threats for survival of cheetahs ?
19. Which king in the world had the greatest collection of cheetahs as his pets?
20. Do Cheetahs ever kill a man?

Answers on page no...35.

*July 1992 Question of the Month*

*Q: Where and who started sale of hot dogs on a commercial basis?*

*A: Nathan's Famous on Coney Island sells almost 2 million hot dogs a year and they were the first ones to start sale of hot dogs on a commercial scale. The secret receipe was brought from Poland by the mother of Ida Handwerker, who started the business with her husband, Nathan.*

*August 1992 Question of the Month.* *K.V. Rao*

*Q: Can plants tell that atmosphere is polluted?*

*(Answer in the next month's issue.)*




### ANSWERS TO THE QUIZ

1. Structures and Functions 2. Herbivores 3. Microscopic animals 4. Carnivores 5. Scanvengers 6. Omnivores 7. Symbionts, Mutualistic 8. Parasailes 9. Nekton 10. Deep Sea Dwellers 11. Coastal Dwellers 12. Fresh Water Dwellers 13. Karl Von Linne 14. Genus, Mating, Horse and Donkey 15. Population 16. Aristotle 17. Thomas H Morgan, DNA 18. ATP 19. ATP, Sir Hans Krebs 20. Predatory 21. Cambrian 22. Dinosauers, Ice.

# ఏమని పాడుదునో

రాసలీలల ఊసే తెలియని
కనుగాయల కా రాధనురా!
వలపున కుమిలే ప్రణయ జీవులకు
వల్లమాలిన బాధనురా!
ఎంతో తెలిసిన వేదాంతులకే
అంతు తెలియని గాధనురా!
మధురా నగరి మర్మ మెరిగిన
మాధవ, నీకె సుబోధనురా!

చిన్న పాట. అందులో కులాసా వుంది, బాధ వుంది, వేదాంతం వుంది. ఆ చిక్కుముడికి పరిష్కారం వుంది. రాధ అంటేను, మాధవుడంటేను, వలపంటేను, మధురా నగరి అంటేను, రాసలీల అంటేను పులకరించని భారతీయ హృదయం వుంటుందంటే అంతకంటె అబద్ధం మరొకటి వుండదు. ఆ నాలుగు ద్విపద బంధిత

## రాధనురా, నీ రాధనురా!

ఊహల్ని ఉయ్యాల వీవనల్లాంటి సంగీతపు కెరటాల్లో విసిరి గుండెల్ని ఊపిన ఘంటసాల గడుసుతనం ఒక అపురూపమైన స్మృతి.

1952 లో విడుదల అయిన విజయావారి వినోదాత్మక చిత్రం "పెళ్ళిచేసి చూడు"లో పాటలు సాహిత్యపరంగా తేలికగా; సంగీతపరంగా హాయిగా వుండడం వల్ల 'హిట్'లుగా కొందరికి, ఆనందదాయకాలుగా కొందరికి గుర్తున్నాయి ఇప్పటికీని.

"పెళ్ళిచేసి చూడు" అనేది "ఇల్లు కట్టి చూడు"తో కలిసి నానుడిగా తెలుగువాళ్ళకి గుర్తే కదా. పెళ్ళిచేసి చూడ్డంలో కష్టాలు, త్యాగాలు, వినోదాలు ప్రతి సంసారంలో అనుభవానికి వచ్చినవే. వెయ్యి అబద్ధాలాడినా ఒక పెళ్ళి చేస్తే ఆ అబద్ధాల దోషం బాధించదని ఆ నానుడి ధైర్యం చెబుతుంది. ఈ పాయింట్లన్నిటినీ పేనుకొని తయారుచేసిన దారం ఈ చిత్ర కథ. "కట్నాల మోజులో మన జీవితాలనే బలి చేసి కాపురాలు కూల్చు ఘనులకు శాస్తి కాగా, పట్నాలు పల్లెలు దేశ దేశాలు మన పేరు చెప్పుకుని ప్రజలు సుఖపడగా, పెళ్ళి చేసుకొని ఇల్లు చూసుకొని చల్లగా కాలం గడపాలోయ్!" అని ఒక ప్రతిపాదన చేశారు పింగళి నాగేంద్రరావు ఈ సినిమాలో ఒక కులాసా దిలాసా పాటలో.

"పెళ్ళిచేసి చూడు" సినిమాలో పదిహేడు పాటలున్నాయని చాలామంది ఆనాటి ప్రేక్షకులకు కూడా గుర్తుండకపోవచ్చు. ఈ పదిహేడు పాటల్లో నాలుగు పాటలు కేవలం బాల పాత్రల ముఖత రావడం విశేషం. అనుకూలవతి అయిన భార్యను ప్రసాదించమని ఒక యువకుడు సరాసరి బ్రహ్మదేవుణ్ణే కోరిన నృత్య-గీత-నాటిక (బ్రహ్మయ్యా, ఓ బ్రహ్మయ్యా! అనే పల్లవి గల పాట); "ఎచ్చటి నుండొచ్చినారు; బల్ చక్కని రాజులు మీరు?" (కుశల ప్రశ్నల కొంటె పాట); "ఏ వూరి దానవే వన్నెలాడీ, బల్ శోకిగా వున్నావె గిన్నెకోడి!" (వ్యంగ్యం, హాస్యం విరజిమ్మిన పాట); "అమ్మా నొప్పులే, అమ్మమ్మా నొప్పులే" (బుద్ధొచ్చిన బడి దొంగ) నాటకం పాట — పిల్లలతో, ఇల్లాలితో, తల్లితో, చెల్లితో సినిమాకి వెళ్ళి ఎవర్ని ఎవరూ అసహ్యించుకోడం మాట అటుంచి హాయిగా నవ్వుకుంటూ వినగలిగిన రకాలివి.

పాల సంద్రపుటలలు పట్టె మంచముగా
పున్నమి వెన్నెలలు పూల పానుపుగా
కమల నాలికే వలపు పన్నీరు జల్లుగా
అన్ని అమరించె నీ అలివేలు మంగ;
ఏడు కొండలవాడా, వేంకట రమణా,
సద్దు సేయక నీవు నిదురపోవయ్యా!

అనే పాట ఈనాటికీ వినబడే ఆనాటి పాటలలో ఒకటి. మనసును ఆహ్లాదపరచే రచన, కొత్తదనం, గడుసుతనం ఒలికిన సంగీత రచన; కమ్మని కంఠంతో (పి. లీల) అమృతమయంగా పాడడం — అదంతా అరుదైన విశేషం.

కథాపరంగా హీరోయిన్, హీరో తాము ఆడుతున్న నాటకం వివరాలు డయిలాగుల్లో చెప్పుకోడానికి ఇబ్బందైనట్టు పాటల్లో మాట్లాడుకుంటారు. "మనసా, నేనెవరో నీకు తెలుసా? సత్తు చిత్తుల భేదము తెలియక సత్తునే చిత్తనుకున్నావు; నా ఎత్తు నెరుగకున్నావు!" అంటే "ఇల్లలికిన పండుగటే? ఒళ్ళు తెలిసి మెలగరటే! పాలు కాచి చేజేతులా ఒలకబోసుకొందురటే? శాణతనము చాలింపుము, జాణవులే!" అంటూనూ; "మంచివారు మా మామగారిని వంచన చేసినదెవరో—?" అంటే "మనవులుగా అమాయక చూపుల మనసును లాగిన దెవరో! హృదయములో విశాల భావం ఉదయము చేసిన దేవరో!" అంటూనూ.

మొన్నీ మధ్య ఎప్పుడో ఎన్టీ రామారావు ఎన్నికల ప్రచారం సందర్భంగా చైతన్య రథం దిగి రోడ్డు మీద స్నానం చేసి ఆ దృశ్యం ఓటర్లకి చూపించి ప్రజల్నుంచి ఓట్లు నొల్లుకున్నాడని బోల్డుమంది అక్కసు వెళ్ళబోసుకున్నారుగానీ; వాళ్ళలో కొందరైనా ఆనాడు టిక్కెట్టు కొనుక్కుని మరీ 'పెళ్ళిచేసి చూడు' సినిమాకి వెళ్ళి ఎన్టీ రామారావు హారుమోనియం మోగిస్తున్నట్టు నటిస్తూ చేసిన అవయవ విన్యాసాలూ, స్నానపు గదిలో సగమెత్తు అద్దం ముందర మంచుని పాట పాడుతూ స్నానం చేసినట్టు నటించిన అందగాణ్ణే చూసుంటారనే నా నమ్మకం.

మహానటి సావిత్రికి ఒక "పోర్షన్" అంటూ దొరికిన మొదటి సినిమా, "పెళ్ళిచేసి చూడు". ఘనాపాటిగా బతకదర పరిపాటి అయిన దూపాటి వియ్యన్నకి ఆపాటి ఈపాటి ఆస్తిలేదని తెలిసిన కాబోయే అల్లుడు అతని కూతుర్ని ఊర్వశిగా ఊహించుకుని కలగన్న పాట సంగీత సాహిత్యాల మార్దవంతో పరిమళించింది:—

"ఎక్కడోయీ, ప్రియా?
యుగయుగాలుగా జగ జగాలను
ఊగించిన ఉర్రూగించిన నీ ఊర్వశిని!"
"ఇక్కడే; నే నిక్కడే!
యుగయుగాలుగా జగజగాలను
ఊగించిన మా ఊర్వశివా? అందరి ప్రేయసివా!
చాలు చాల్లు, నీ సాముదాయకపు
వలపు పంపిణీకి నమస్తే!"

"ఇంత వలచిన వనితను చులకన చేతువా
నరుడా, పామరుడా!
ఇక బృహన్నలవుగా శాపమిదెదరా
జనుడా, అర్జునుడా!"

"పెళ్ళిచేసి చూడు" సినిమాలో పింగళి నాగేంద్రరావు రచనలో, ఘంటసాల సంగీత దర్శకత్వంలో వచ్చిన పదిహేడు పాటల్లో రెండో, మూడో తప్ప వినడానికి ఇప్పుడు దొరకడం లేదు.

ప్రాంతీయ పాత్రల్తో సంఘటనల్తో "సమకాలీన సమాజానికి అద్దం పట్టే" నవలలు తెలుగులో ఒరిజినల్‌గా ముమ్మరంగా వొచ్చాక తెలుగు సినిమా కథ తెలుగు నవల మీద ఆధారపడింది. అయితే అంతకి ముందు బాగా ఎక్కువగాను ఆ తరవాత కొద్దిగాను తెలుగుసినిమా కథ బెంగాలీ సాహిత్యం మీద ఆధారపడడం కూడా మరిచిపోలేనిది. అలాంటి కథల్లో ఒకటి 'శరత్‌బాబు' అనే శరత్‌చంద్ర ఛటర్జీ రాసిన "రామేర్ - సుమతి" నవల ఆధారంగా రూపొందించిన ప్రకాశ్ ప్రొడక్షన్స్ వారి "దీక్ష" సినిమా కథ ఒకటి. ఇది 1951లో కె.ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో వచ్చింది. రవీంద్రనాథ్ టాగోర్ పధ్నాలుగేళ్ళ వయసు కుర్రవాడి మనసు ఎంత అల్లకల్లోలంగా ఉంటుందో సిద్ధాంతం చెప్పి మరీ రాసిన "హోమ్ కమింగ్" కథలాంటిదే ఈ కథ కూడాను. శరత్‌బాబు సిద్ధాంతాలు చెప్పే రచయిత కాదు. పాత్రల్నీ సంఘటనల్నీ స్వంత వివరణ ఏమాత్రం

## మనుషులంటే వీళ్ళేనా!

లేకుండా మన ముందు ఉంచి సిద్ధాంతాలు చేసే పని పాఠకులకి వదిలేశాడు. అందుకని అతని కథలు తేలికగా చదువుకోడానికీ అంతకంటే తేలికగా ఆ కథలో పాత్రల మీద సానుభూతి పొందడానికీ వీలుగా వుండి, చాలా కాలం పాటు" తెలుగు చదువరులకి "శరత్‌బాబు" అనే రచయిత తెలుగువాడే అన్న భ్రమ కలిగించాయంటే అతిశయోక్తి కాదు.

మధ్య తరగతి కుటుంబానికి చెందిన పధ్నాలుగేళ్ళ అల్లరి పిల్లవాడు 'గోపి'. తన అల్లరితో ఇంట్లో (అన్నకీ వదినెకీ) క్లేశం కలిగించినా, అతని దృష్టి సమాజ క్షేమం మీద, అన్యాయం అరికట్టే ప్రయత్నం మీద ఉందని ఈ కథ చెబుతుంది. సాహసాలు చేసి శత్రువుల మూఠాల బండారాలు బైట పెట్టే రకం, ప్రేమించిన అమ్మాయితో డ్యూయెట్లు పాడేరకం హీరో పాత్రలకి నటులు సులువుగా దొరుకుతారు గాని 'గోపి' లాంటి పాత్రలకి కుర్రాళ్ళు అంత సులువుగా దొరకరు. అయినాసరే, కె.ఎస్. ప్రకాశరావు ఈ పాత్ర కోసం మాధవపెద్ది రామ్‌గోపాల్ అనే కుర్రాణ్ణి సంపాదించి శరత్‌బాబు చెప్పిన కథని తన మూసలో పోసి "దీక్ష" అనే చక్కని చిత్రాన్ని నిర్మించి (నాలుగు వందల చిత్రాల్లో నటించకపోయినా సరే) మాధవపెద్ది రామగోపాల్‌ని మరిచి పోడానికి వీల్లేని పరిస్థితి కల్పించారు.

*మనుషులంటే వీళ్లేనా!*
*ప్రపంచమంతా ఇంతేనా?*

*వేషాలకు విలువిచ్చారు*
*మోసాలకు తలలొంచారు*
*మార్పులేమని, మనకెందుకని*
*మనసు చంపుకొని పడి ఉన్నారే!*
*మనుషులంటే వీళ్లేనా!!*

*మహాత్ములు, మహా నాయకులు*
*చెప్పారెన్నో! చేసేదెవరు?*
*బాగుపడే రాతే లేదా?*
*బాధపడి లాభం లేదా??*
*మనుషులంటే వీళ్లేనా!!*

మన కుటుంబానికి సంబంధించని సమాజ సంస్కారపు సమలకి పోయి మనకి నలుగుర్లో అప్రతిష్ఠ తేవద్దురా అనే (అన్న) వదినెల మాట జవదాటి; ఆ కారణంగా తనని కూకలేసిన వదినెని రాయితీసి కొట్టి మళ్ళీ ఆవిడ మొహం చూడ చెల్లక ఇంట్లోంచి లేచిపోయి; కొంతగా బయటి ప్రపంచాన్ని గమనించి ఆందోళన చెందిన పధ్నాలుగేళ్ల కుర్రవాడి మనోవాణి ఇది. ప్రఖ్యాత సంగీత దర్శకుడు వేణు పాడిన ఈ పాటకి పెండ్యాల నాగేశ్వర రావు సంగీత బాణీ సమకూర్చారు. కవి తాపీ ధర్మారావు. సమాజంలో కుళ్లును విమర్శిస్తూ 1951 తరవాత "గోపి"కన్న శక్తివంతమైన పాత్రల ద్వారా తాపీ ధర్మారావు కన్నా ధైర్యవంతులైన రచయితల ద్వారా తెలుగు సినిమాల్లో ఎన్నెన్నో పాటలు వచ్చాయి; నిజమే.

తల్లీ తండ్రీ లేని 'గోపి'ని, అన్నీ తానే అయి పెంచిన వదినె; ఈ కుర్రవాడు కరెంటు తీగ లాంటి వాడని గ్రహించి ఇతన్ని ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దాలని సంకల్పించుకుని అనుకున్న మాటలు (తల్లి, వదినెల రెండు పాత్రల ఏకకంఠంలో) ఇవి:

చిన్ని నాన్నా చిట్టి నాన్నా
నన్ను గన్న చిన్న నాన్నా
నిన్ను గాంచెను భరత మాత,
చరితార్థుడవే!

ఈ దేశం, ఈ కీర్తి నీదే.
ఈ భారం కలదయ్యా నీ మీదే.
ఊరూర నీ పేరే వినిపించాలోయ్
నోరార నీ మాటే అనుకోవాలోయ్

పూనరా, దీక్షను, సేవలు చేయ!
భరత జనని పేర అంకితమ్ము కారా!!
భారతాంబ దైవమనే మతము మనదిరా!
సత్యము అహింసలనే వ్రతిన మనదిరా!!

"కాఫీ, కళా రూపినే!", "చక్కిలిగింతలు లేవా?" వంటి కుర్రతరహా హుషారు పాటలు ("ద్రోహి"- 1948) పాడిన జి. వరలక్ష్మి ఈ పాటను ఎంతో లలితంగా ముగ్ధ మనోహరంగా పాడి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. ఈ బాణీ ఆమెకు బాగున్నదని నిర్ధారించుకున్న పెండ్యాల నాగేశ్వరరావు "మొదటి రాత్రి" సినిమా (ప్రకాశ్ ప్రొడక్షన్స్ - 1952)లో "తెలియా ఈ సుమము; ఏ రంగు లీనునో-ఏ తావి చిమ్మునో-ఏ నెరుగ- ఇది మొదటి రాత్రే కదా!" అనే మరింత కమ్మని పాట పాడించారు.

"దీక్ష" సినిమాలో ఎం.ఎస్. రామారావు పాడిన "పోరా బాబూ పో! పోయి చూడు ఈ లోకం పోకడ!" అనే పాట చాలా కాలం జనం నోళ్లలో నానింది. ప్రసాదరావు పాడిన "తీయని కథ ఇటే తీరెనా; అయ్యో, తీరని ఈ వ్యథే మిగిలెనా?" అనే బ్యాక్ గ్రౌండ్ సాంగ్ విషాద గీతమే అయినా ఎంతో మధుర గీతం. "పతంగా" అనే హిందీ సినిమాలో సి. రామచంద్ర సంగీత నిర్వహణలో వచ్చిన "ఓ దిల్ వాలో! దిల్ కా లగానా అచ్ఛా హై; ఫిర్ కభీ కభీ!" అనే పాటకి వెక్కిరింపుగా "మిల్టరీవాలో! పిల్లల జోలికిపోతే మీ పని గఛీ గుఛీ" అని "దీక్ష"లో వచ్చిన పాట ఆనాటి కామెడీ సాంగ్స్‌లో ఒకటి. "పసిడి పంటకు జే యనరా; ఇదే శ్రీదేవిరా; మన బంగారు గనిరా!" అనే పల్లవి గల బృందగానం కూడా ప్రేక్షకుల మెప్పు పొందింది.

(ఈ పాటలేవీ ఇప్పుడు వినడానికి దొరకవు.)

— భరాగో




## స్థితప్రజ్ఞత

చిగురాకులయినా కనిపించకుండా, మంచులో మునిగిన
ఓ! వృక్షరాజమా! ఎలా ఉన్నావు? చలిబాధలేదా?

పిచ్చితల్లీ! ఋతువుకు తగ్గట్లు మంచుకురుస్తుంది
సూర్యవెలుగురాగానే జలజలా మంచు రాలిపోతుంది
గ్రీష్మఋతువులో ఆకులురాలి, మోడువారిపోయిన నేను,
వసంత ఋతువురాగానే నవనవలాడుతూ చిగిర్చి
వివిధరంగుల పూవులతో, ఆకులతో, కాయలతో
వివిధ అందాలతో వింతలుగొలిపేటట్లుగా
కనులపండుగగా ఉంటాను
గాలివానలకు, మంచువర్షాలకు, ఎండవేడులకు
కృంగను, పొంగను, అది సహజ ప్రకృతిధర్మమని
ప్రశాంతిగా ఉంటాను
ఆటుపోటుల సంద్రంలా, మానవమనస్సే
అటుయిటు దొర్లి, కష్టం సుఖం అని అంటున్నాడు
నన్నుజూచి నేర్చుకో, బుజ్జితల్లీ! స్థితప్రజ్ఞతంటే ఏమిటో,
ప్రశాంతపూరిత ప్రేమతో, నవ్వులపువ్వుల ఆనందఫలాలు
ఎలా యిస్తున్నానో, ఎలా హాయిగా నిశ్చింతగా ఉంటున్నానో!

— పి.రాజ్యలక్ష్మి & రంగారావు
*Madras, TN, India*

## Telugu Association of the Greater Delaware Valley

announces a literary competition. 1st Prize Rs.1116, 2nd Prize Rs. 558 in each category

1. కథ
2. నాటిక
3. తెలుగు సమాజములో సాంఘిక సమస్యలు - వాటి ప్రభావము, పరిష్కార మార్గములు.
4. తెలుగు నవల - కుటుంబ జీవితముపై దాని ప్రభావము.
5. తెలుగు లలితకళల ప్రత్యేకత.

The entries must be postmarked by Sep 15, 1992 and should be mailed to K.Sambasiva Rao, 2466, Jodi Sue Lane, Colmar, PA 18915. For full details, call K.Sambasiva Rao at (215) 822-9629.

TAGDV also invites articles for publication in the special issue of Telugu Vani. Articles on general interest topics like 1) Parents and children subjected to dual cultural influences, 2) Need for active participation in American Society, 3) Pros and cons of returning to India, 4) The problems immigrants face as senior citizens, 5) Practice of honoring corrupt politicians from India, 6) Is transmission of culture mainly 'a woman's job'?, 7) Our contribution to the upliftment of the unfortunate in India,
are preferred. The newsletter committee reserves the right to edit the articles according to the editorial policy.

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
ESTATE TAXES TOO

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220

Seminars on Taxes, Insurance, Pension & Estate Taxes
CALL FOR CONVENIENT LOCATIONS

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# గళ్ళనుడికట్టు – 38

– బి. సరోజినీదేవి, East Hills, NY



(జవాబులు 29వ పేజీలో)

## ఆధారాలు

**అడ్డము**

2. ఆలోచనలేకుండా చేయుకార్యము
12. పద్మము బొడ్డుగా గలవాడు
13. ముదురుకానిది
14. మిక్కిలి ఆనందము (అక్షరలోపము)
15. కడ్డీ
16. ఖచ్చితము
17. తోక
18. తిరుగబడ్డ " ఏ మన్ను "
19. తొందరకాదు
20. తేనె(ఇంకో రకంగా)
21. ఆల్మెరా
22. వెల్లులు
23. తన్మయత్వం
24. కొంచెము లోపించిన భర్త
25. కలగాపులగమైన పూలదండ
26. చిన్న
28. మార్పుచెందిన గ్రామప్రక్రియ
29. ప్రజాకవి
31. తిరగబడ్డ దైవ ప్రక్రియ
32. భర్త తమ్ముళ్ళు
34. గోపాలుడు పెరిగినచోటు
36. సూర్యుడు
38. చిన్నకర్ర
39. తిరగబడ్డ లంకాధీశ్వరుడు
40. ముసిముసి... ...

**నిలువు**

1. డబ్బులేని పనికిరానివాడు
2. కెరటము
3. అన్నీ....
4. పిసినారి
5. వంటికి పట్టితే వదలదు
6. త్యాగరాజు కీర్తన (కలగాపులగం)
7. వాల్మీకి నేర్చిన మంత్రము
8. యియసీతా
9. నను
10. యువకుడు
12. మతకల
19. ధగధగ
20. పఫబభమ
21. ఒకతెలుగుకవి – (వత్తులేదు)
26. చింతగింద
27. పెద్దకుండ
29. చేదు చెట్టు
30. వాసన గల పువ్వు
33. వజ్రములు – కలగాపులగం
35. నూరు వేలు
37. మహావృక్షము – క్రిందనుంచి







## భావక్షేత్రం

భావనలల్లిన కల్పనలు
కల్పనలొందిన రూపములు
రూపములిచ్చిన చిత్రములు
భావ కల్పనారూప సంజనిత
విజ్ఞాన వీచికా పరంపరలు
ఎలా వచ్చి నిలిచాయో?
ఏ రీతిగ ప్రత్యక్షమయ్యాయో??
మనో వీథి నావిష్కృతమయ్యాయో???

భావప్రక్రియల స్వభావమేది?
భావపరంపర పునాది ఏది?
భావన క్రమమున మొదటిమెట్టుగా
శూన్యతగలదా అన్యతగలదా?

నిస్తంత్రి ధ్వని సౌందర్యం
నిశ్చలత నాటిన చైతన్యం
చెల్లాచెదురగు కల్లోలం
అంతర్గత క్రమ సొష్టవ చిత్రం
సృష్ట్యాదిని గల శూన్యతత్వం
మానవభావనా కల్ప క్షేత్రం.
ఎలా వచ్చి మది వికసించాయో?

– పి.వి.జి

–'కాస్మిక్ కవిత నుండి

# ఎదురుచూసిన క్షణం

తెన్నేటి సుధాదేవి హైదరాబాదు

"స్మిత బస్ దిగుతూనే చుట్టూ చూసింది భయంభయంగా. అంతా అదొక చీకటితో మూసుకుపోయిన అడవిలా వుంది. 'ఈ చివరి బస్‌లో ఎందుకు వచ్చానా' - అని చీకటి పడుతున్న కొద్దీ ముడుచుకు పోతూనే వుందామె.

పైగా తెలియని ఊరు కానీ మరీ ఇంత మనుషులు లేనిఊరను కోలేదు.

చేతిగడియారంలో రేడియం డయల్ చూపించిన టైమ్ చూసి ఉలిక్కి పడింది స్మిత. పదిగంటలు దాటింది. అక్కడొక రిక్షాగానీ, బండిగానీ ఏమీ లేవు మసక మసగ్గా వెన్నెల తప్ప. తననుదింపి కదులుతున్న బస్‌ను ఓసారి వెనక్కు తిరిగి దిగులుగాచూసింది. స్మిత. ముందు తనొక్కర్తే దిగింది. ఇంకెవరైనా దిగితే బాగుండనుకుంది - కానీ తను దిగగానే కండక్టర్ 'రైట్' అనేశాడు. బస్ ఒకడుగు ముందుకు వెళ్ళాక కూడా విడిగా బస్ ఆపి ఒక యువకుడు దిగాడు. అనుకోకుండా ఒక్కసారిగా చెప్పలేనంత రిలీఫ్‌కలిగింది స్మితకు తెలియని చోట ఒక తోడు దొరికింది. అనుకుంటే భయపడ్తున్న హృదయం కొద్దిగా సేదతీరినట్లయింది. అది ఎడారిలో ఒయాసిస్సును చూసిన అనుభూతి.

బస్సు దిగిన యువకుడు ధీరజ్ సినిమా హీరోలా లేకపోయినా సాధారణమైన ఎత్తు, చామనఛాయ - ఆకర్షణీయమైన వర్చస్సుతో వున్నాడు. అతను ఆ మసక వెన్నెల్లోనే స్మితను ఆసక్తిగా చూశాడు - తెలుపు రంగులో మెరుస్తున్న శరీర ఛాయతో మెడలో బంగారు గొలుసు పోటీ పడ్తోంది. కవులు కావ్యాల్లో వర్ణించేంత సన్నగా లేకపోయినా చూడగానే పొందిగా ఉన్న నడుము తగినంత ఎత్తుతో తీర్చి దిద్దినట్లున్న సౌష్టవం - చేపల్లాగా లేకపోయినా అందమైన చక్కటి కళ్ళు, కట్టుకున్న లేతాకుపచ్చ షిఫాన్ చీరలో రాత్రిపూట నడచి వచ్చిన వనకన్యలాఉంది- అనుకున్నాడు ధీరజ్.

అంతగా తనను పరిశీలిస్తున్న అతని వైఖరికి సిగ్గుపడింది స్మిత.

కంపెనీ దొరికినందుకు అతడికీ ఆనందంగా వుంది. అందులో అందమైన కన్నెపిల్ల. ఒక క్షణంపాటు ఇద్దరూ సందిగ్ధంగా నిలబడి పోయారు. తరువాత ధీరజ్ ప్రశ్నించాడు, 'మీరూ ఊళ్ళోకి వెళ్ళాలా?'

'అవునండి. బాగా చీకటిపడిపోయిందని భయపడ్తున్నాను. అనుకోకుండా మీ కంపెనీ దొరకడం నా అదృష్టం' - అంది స్మిత.

'పదండి మరి నడుద్దాం...'అన్నాడు ముందుకు అడుగులువేస్తూ,

''ఎంత దూరం నడవాలి?'' అతణ్ణి అనుసరిస్తూ ప్రశ్నించింది స్మిత.

''ఓ గంటన్నర సేపు నడవాలి. వాహనాలేం దొరకవు''- చిన్నగా నవ్వి అన్నాడు.

''మైగాడ్' అంది స్మిత ఆదూరాన్ని నడవడం తలుచుకుని- మళ్ళీ ''ఫరవాలేదు మీకు తోడున్నారుగా''అంది నవ్వుతూ.

ధీరజ్ మనస్సు ఆమాటకు పులకరించింది. అతని మనస్సు మరోలా ఆలోచిస్తోంది. ఆమెతో నడుస్తున్న అనుభూతి అద్భుతంగా వుంది. ఆమె ఏవూర్నించి వస్తోందీ, ఏంచేస్తోందీ-ఇవేవి అడగాలన్న తలంపే లేదతనికి. అన్నట్లు, ఆమె పేరైనా అడగలేదు.

'ఆమె అందంగాఉంది. పేరు కూడా అందంగానే ఉండి ఉండాలి'" అనుకుంటూ

''ఇంతకీ మీ పేరు చెప్పనే లేదు.'' అడిగాడు ధీరజ్.

''స్మిత...మరి మీపేరు?—'' "అబ్బ! ఇందాకట్నుంచీ గమనించలేదుగానీ స్వరం కూడా ఎంత బాగుందీ కోయిల పలికినట్లు!'

"ధీరజ్- ధీరజ్‌కుమార్ — స్టేట్‌బ్యాంక్‌లో పన్జేస్తున్నాను—' కాస్త గర్వంగా అన్నాడు ధీరజ్.

'ఎంతదూరం నడిచినా మనుష్య సంచారమే లేదేం' - కొంతదూరం నడిచాక స్వగతంగా పైకే అనేసింది స్మిత.

ఇప్పుడప్పుడే ఊరు రాకుండా ఉంటే బాగుండునని వుంది ధీరజ్‌కి. అన్ని కోణాల్నుంచీ ఆమె అందాల్నే పరికిస్తున్న అతనికి తెలియకుండానే ఏదో మైకంకమ్మేస్తోంది. ఆమె సాన్నిహిత్యంలో మనసు వివశమై పోతోంది. 'ఆమె ఒంపుసొంపులన్నీ తన సొంతమైతే — అహ! తన స్వంతం చేసుకుంటే' - అవును. అంతటానీరవనిశ్శబ్దం — దరిదాపుల్లో మానవమాత్రుడు లేడు ఇంతమంచి అవకాశం—

''ఏమిటి, మీరేం మాట్లాడడం లేదు- నాకంపెనీమీకు బాగాలేదా?" తలవంచుకుని నడుస్తున్న స్మిత హఠాత్తుగా పక్కకు తిరిగి అన్నది.

''అహ, భలేవాలే- అదేంలేదు. ఏదో ఆలోచనల్లో వుండిపోయాను- ఇక్కడ మీరు ఎవరింటికి వెళ్ళాలి?' ప్రశ్నించాడు ధీరజ్.

"నళిని-అని స్నేహితురాలు స్కూల్లో టీచరుగావుంది. ఎందుకోతెలియదు-నిన్న హఠాత్తుగా టెలిగ్రామ్ ఇచ్చింది, నన్ను వెంటనే రమ్మని ఈ ఊరసలు నేనింతకు ముందురానేలేదు. ఇంతరాత్రి మీరుండబట్టి కానీ... లేకపోతేనా..." గుండెల మీద చెయ్యి ఉంచుకుని కళ్ళార్పింది, స్మిత. ఆమె ప్రతి కదలికా అతన్ని ముగ్ధుణ్ని చేస్తోంది.

"కొన్ని ఘటనలు దైవవశాత్తు జరుగుతై మన ఈ కలయికాఅంతే" అన్నాడు ధీరజ్.

"మీరు చాలా మితభాషి అనుకుంటాను."- అంది స్మిత. అప్పుడప్పుడూ మాత్రమే మాట్లాడుతున్న ధీరజ్‌ని చూస్తూ— "అబ్బ! నాకైతే కబుర్లు చెప్పటం మహాసరదా! అవతల వాళ్ళకు బోర్ కొడుతున్నా చెపుతూనేఉంటాను. కొన్నిసార్లు మా నాన్నగారు నన్ను భలే తిడ్తుంది. 'అవతలివాళ్ళు వింటుంటే మాట్లాడు లేకపోతే కాస్త ఫుల్‌స్టాప్ పెట్టవేతల్లీ'...అంటూ..." అంది గలగలా నవ్వుతూ.

ఆమె కదలికలో, మాటలో ఏదో అందం... ఆమె నవ్వులో అనిర్వచనీయమైన ఏవో భావాలు తొణికిసలాడుతున్నై. ఆమెపట్ల ఆరాధనగా మొలకెత్తినభావం, ఆమెను చూస్తున్న కొద్దీ క్రమంగా 'ఏదో' పరిణామం చెందుతోంది.

మనస్సులో ఏదో సంఘర్షణ- ఆమె స్పర్శకోసం అతని శరీరం తపిస్తున్నది.

'తగిన సమయం ఇదే తొందరపడమ'ని మనస్సు హెచ్చరిస్తోంది.

'కల్లాకపటం లేని ఆ అమాయకురాల్ని, నిన్ను నమ్ముకున్నదాన్ని అన్యాయం తలపెట్టవద్ద'ని హృదయాంతరాళంలోని నిజాయితీ నసపెడ్తోంది. ఎంత ప్రయత్నించినా ఆమెతో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాడు.

"ఏమిటంత దీర్ఘాలోచనలో పడిపోయినారు- యీపరిసరాల్ని మర్చిపోయేలా. ఏమన్నా మాట్లాడండి ధీరజ్"- మళ్ళీ ఆమెనే మాట్లాడింది.

"ఏం లేదండీ- నామనస్సెందుకో బాగాలేదు. మీరేమీ అనుకోవద్దు," క్షమార్పణగా అన్నాడు ధీరజ్. అతనికి చాలా అశాంతిగావుంది ఊరు రావడానికింకా గంట నడవాలి. ఈ లోపలే ఈ అందాన్ని కసిగా అనుభవించాలి.."క్షణాలు గడుస్తుంటే అవకాశం చేజారి పోతుందేమోనన్న అదుర్దా అతన్ని నడవనీయడంలేదు. ఆ టెన్షన్‌లో నుదుట చెమటపట్టింది. చేతుల్లో సన్నగా కంపన. ఏమైనా సరే ఇంత అందాన్ని ఊరికే వదలకూడదు. ధీరజ్ మనస్సంతా పూర్తిగా స్మిత ఆక్రమించుకొంది. మనస్సులో అతడు దృఢనిశ్చయానికొచ్చాడు... మరో క్షణంఏదో భయం, హఠాత్తుగా ఎవరైనావస్తే...? గుండె ఆ ఆలోచనకే దడదడలాడింది. ధీరజ్ మనస్సులో చెలరేగుతున్న భావాలేవీ ఎరగని స్మిత నిశ్చింతగా అతనితో కలిసి అడుగులేస్తోంది. 'అతడు అతి మంచి అబ్బాయి.'- అన్న అభిప్రాయానికి వచ్చిందామె.

ధీరజ్ మనస్సులో సంఘర్షణ అంతమయింది. హఠాత్తుగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. పువ్వులాంటి మెత్తని ఆమె చేతి స్పర్శకు ఒక్కసారి శరీరంలో రక్తం వేడి హెచ్చింది. స్మిత ఉలిక్కిపడి భయంభయంగా చూసింది ధీరజ్‌వంక. బిత్తరపోయినట్లు. అక్కడ వెలుతురే వుంటే అతని కళ్ళల్లో తమకాన్ని చూడగలిగి ఉండేదామె.

అదే క్షణంలో పక్కబాటనుంచి వస్తున్న ఇద్దరువ్యక్తులు మెరుపులా పడ్డారు స్మితమీద. ఇద్దరూ ఆ హఠాత్పరిణామానికి మ్రాన్పడిపోయారు. ధీరజ్ తేరుకుని ఒక్కసారిగా వాళ్ళమీదికి లంఘించాడు. వాళ్ళిద్దరూ బాగా తాగివున్నట్లు వాళ్ళమాటలు వాలకం, వాసనబట్టి గ్రహించాడు. ధీరజ్. అతనికి మరింత ధైర్యం వచ్చింది.

స్మిత బిక్కచచ్చిపోయింది. కళ్ళనీళ్ళ పర్యంతమవుతూ కనిపించని విధిని తిట్టుకుంటోంది. ధీరజ్ బూటుకాలితో ఈడ్చితన్నాడు ఒకణ్ని. ధీరజ్ వాడితో తలపడుతున్నప్పుడు ఇంకోడు స్మితను "రావేచిలకా" అని మోటుగా హత్తుకుని తన పశుత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. స్మిత ఎంత ప్రతిఘటించినా అతనిపట్టు వదిలించుకోలేకపోతోంది ఆమెకు భయంతో అసహ్యంతో ఏడుపు వస్తోంది.

ధీరజ్ తన్నిన తన్నుకు మొదటివాడు కిందపడ్డాడు. వాణ్నింకో రెండు తన్నగానే కుప్పకూలిపోయాడు. అప్పుడు స్మితను పట్టుకున్న వాడిమీదకెళ్ళి రెండు నిమిషాల్లో వాణ్ణి మట్టికరిపించాడు. ఇద్దరూలేచి కాలికి బుద్ధిచెప్పారు.

బాధ దుఃఖం మిళితమైన స్మిత చెదిరినచీర సవరించుకుంటూ కన్నీళ్లతో నిలబడివుంది. ఆమె పక్కన పడ్డ బ్యాగ్ తనచేతిలోకి తీసుకుని ఆమెకందించాడు ధీరజ్, మౌనంగా.

"ఈవేళ మీరు నన్ను రక్షించిఉండకపోతే నా బ్రతుకేమైఉండేది- సమయానికి మీరే పక్కన లేకపోతే...అబ్బ! ధీరజ్!... మీఋణం ఎట్లా తీర్చుకోను?" దుఃఖం పొంగి పొర్లిరాగా కృతజ్ఞతతో, ఆవేదనతో, ఆర్తితో అతని సమీపంలో, అతనికి చేరువగా అతన్ని పెనవేసుకుని గుండెలు ఎగిసిపడేలా వెక్కివెక్కి ఏడ్చింది స్మిత. భీతిల్లిన ఆమె మనస్సు అతని గుండెలమీద స్థిమితపడడానికి ప్రయత్నిస్తోంది.

ధీరజ్‌కి మనసంతా మొద్దుబారినట్లయింది. 'ఏం జరిగింది? తనేం చెయ్యాలనుకున్నాడు? ఏంచేశాడు? ఆ సమయానికి వాళ్ళిద్దరే రాకుంటే? నీచులు వాళ్ళా? తనా? ఆమె కృతజ్ఞతకు తను పాత్రుడేనా?' - సిగ్గుతో ఆమెను ఓదార్చడమెలాగో తెలియక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు ధీరజ్.

'భగవాన్! మొదట్లో నా మనసులోకి ప్రవేశించిన నీచభావనకు నన్ను క్షమించు. ఒక అమ్మాయిని ఆపదనుండి రక్షించిన అవకాశమిచ్చిన నీకు నా కృతజ్ఞతలు!' మనస్ఫూర్తిగా దేవుడికి కృతజ్ఞతలర్పించాడు మనసులోనే.

ధీరజ్ ఇప్పుడు స్మితను ఆదరంగా దగ్గరకు తీసుకున్నాడు. కానీ ఆ కౌగిలింతలో యిదివరకటి, అతన్ని కాల్చిన కామం మచ్చుకైనా లేదు. ఆ స్పర్శలో వేడిలేదు. అతని మనస్సులో ఇంతకు ముందున్న వాంఛ ఏ క్షణం ఆవిరైపోయిందో అతనికే తెలియదు. అతని మనసిప్పుడు నిర్మలంగా ఉంది.

(స్వాతి మాసపత్రిక, జనవరి, 88)

---

మొన్నటి దాకా సైకిలు కొనాలన్నావ్ - ఇప్పుడు రిక్షా కొనాలనుకుంటున్నావేమిట్రా? - అని అడిగాడు రాంబాబు, సోంబాబుని.

'మొన్నటిదాకా నేనొక్కడ్నే, బ్రదర్! ఇప్పుడు భార్యా, ఇద్దరు పిల్లలూను.'

—యు శ్రీనివాసరావు, విజయవాడ-12

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908



FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1 (800) 457-5646

FOR OUR SPEC[illegible] PORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

# Recycle Your Proteins!


## V. Vemuri, Pleasanton,CA


Just think! In 1800, the world's population was about one billion. That is, 1000 million people! Thanks to the Industrial Revolution, it took only 130 years to reach the second billion mark in 1930. The third billion came in 30 years, in 1960. The fourth billion in only 15 more years, by 1975. In 1987, the population of this palnet stood at 5 billion. The sixth billion is due in 1998. Thanks to the Green Revolution, we managed so far. If this continues, by 2050 the population will reach 14 billion. That is, we are adding three more mouths to feed every second, 180 more a minute, or 10,800 each hour. How do we feed these people?

A Biotechnology Revolution? May be. Sooner or latter, we will face food shortage. More severe, yet subtle, is protein shortage. Protein is most essential of our food groups. It is least plentiful and most expensive. Primary sources of edible proteins are beans, soybeans, seaweeds, algae, yeast, bacteria, etc. Unpalatable primary sources can be fed to fatten animals and they yield secondary proteins like dairy products, poultry and meat. But this process is wasteful. Only a tenth of the protein we feed animals end up on our dinner table.

To feed and shelter these numbers (animals and people), we are cutting our forests, hasten wildlife extinction, and eroding millions of acres of farm land. These acts are also contributing to global warming, depletion of the ozone layer and pollution of our environment. Yet, we are not showing any inclination to change our ways. How, then, do we feed these people? There is a way out! It is not the neatest, but it is a way. If technology got us into this mess, it sure should get us out!

Let us begin with proteins. They are large (some times enormous) molecules which are built out of smaller units called amino acids. There are about 20 different amino acids (all belong to the same family of chemical compounds, but different in the way they are built). Think of each protein as a long chain of colored beads (or, amino acids), each bead having one of 20 possible colors. One protein molecule may contain several hundred amino acids, including a number of each variety (or, color), arranged in some specific order that is always the same for a specific protein. The number of possible arrangements of amino acids is astronomical. Then, the number of different types of proteins is also astronomical. Obviously, each species has the luxury of developing its own unique proteins. In fact, one might find subtle differences among proteins within the same species. That is why it is so difficult to match blood and other organs (remember, blood and other body tissues are built out of proteins!) during transfusions and organ transplants.

It follows, that the proteins in our food (obtained from plant and animal species) are likely to be different from the proteins in our own bodies. When food is digested, these proteins are separated into individual amino acids, absorbed into the body, and reassembled in our cells in a particular order that is characteristic of our individual proteins. The plant family, as a whole, can manufacture all the different amino acids from carbon dioxide, water and other minerals absorbed from the air and soil. Animals (including us) cannot do this. They must eat whatever that is available to them. Their bodies pull these dietary proteins apart and reassemble them to suit their individual needs.

In summary, let us note two points: (1) There is nothing special about an intact protein molecule. There is no rule that it must be eaten whole and no need that this must be broken down during the digestion. All that the body needs is amino acids. We can, in principle, eat the various amino acids and let the body do the rest of rebuilding. (2) Not all amino acids are equally important in the diet of an animal; the machinery in an animal's body is capable of taking some amino acids as raw materials and manufacture other amino acids from them. However, some amino acids (usually those that are in short supply) cannot be manufactured like this. These must be supplied by the food. These are the "essential amino acids." In the case of human being the eight essential amino acids are: isoleucine, leucine, lysine, metheonine, threonine, phynylalanine, tryptophan, and valine.

What happens if there is a shortage of the essential amino acids? The body cannot produce the proteins requiring these missing items as raw material. Just as vitamins and minerals, these essential amino acids are vital. If we can cheaply produce these, then we can fortify our foods with these and get the same benefits as eating meat.

Now comes the macabre part of the grand strategy. Because we are refusing to voluntarily limit our population, because we are fast running out of land (agricultural or otherwise), because there will be no more forests left to cut, because there will be no more pasture land to raise animals for milk and meat, where do we get the raw materials for producing these amino acids? By recycling proteins, by recycling amino acids! Recycling what proteins? By 2050, we would have inhabited most of the available land, we would have driven most of the land animals to extinction. Where can we get the needed proteins? As slogans go, people are our most precious resource. Why not recycle people?

Is this not a grisly solution? Well, there will be no more land left anyway to bury the dead. Wood is already scarce for a traditional, Indian style, cremation. The Parsees of India have already shown a humanitarian way of disposing their dead; they leave their dead on Silent Towers for vultures to eat. Instead of throwing ourselves to the birds (there won't be many left by then, any way!), let us recycle. Why not send the dead to recycling centers where ALL proteins are recovered in the form of amino acids? Why not reuse them, as supplements, to fortify our foods? This is not as macabre as it sounds; we have been eating proteins like gelatin, extracted from animal bones. From a religious point of view, we've already accepted reincarnation of the soul. Now it appears that we may not have much of a choice than facilitating the reincarnation of the body!

ఏం బాబూ చదువు పూర్తయింది కదా, ఇప్పుడు ఏం చేస్తున్నావ్?- అని అడిగాడు పరంధామయ్య, రోడ్డుమీద పోతున్న కామేష్‌ని.

'మా నాన్నగారికి సహాయం చేస్తున్నానండి.'
'మీ నాన్నగారేం చేస్తున్నారిప్పుడు?'
'నిద్ర పోతున్నారండి'

—ఐ కరుణ, మద్రాసు-17

# అమెరికా తెలుగు తల్లీ - యిల్లాళ్ళ కమనీయ బాధలగాథావళి

- విప్పుళ్ళ సూర్యప్రకాశరావు
మోర్గాన్‌టౌన్

కంగారుపడకండ ఎవరనుకుంటున్నారు ఆమె?
వరల్డ్‌బెస్ట్ బద్ధకిష్టుడైన తెలుగుమొగుడికి
టూత్‌పేస్ట్ నుంచి బ్రేక్‌ఫాస్ట్‌వరకూ అందించి,
ఆ మగడినోట్లోంచివూడిపడ్డట్టున్న ఆ యిద్దరు
బుల్లి బద్ధకిష్టుల్నికూడా స్కూల్‌కుతయారుచేసి,
బతిమలాడి బడికందించి
తనూ ఆఫీసుకి టైమ్‌కందుకోవాలన్నఆతృతలో -
నుదుటన బొట్టు నడుమున బెల్టు
పైన షర్టు కింద గొట్టాంపాంటూ
పట్టాలున్నకాళ్ళను బూట్లులోపెట్టింది
ఎవరీమె అంటున్నారా?
ఆమేనండి బాబూ !
అమెరికా తెలుగు తల్లీ - యిల్లాలామె!
అలా కలగాపులగం కట్టుబొట్టుల్తో అపుడపుడూ
మనల్ని కంగారుపెట్టినా -
కుడిఎడమైనా ఫరవాలేదనుకుని ఆడామగా
రాసుకుపూసుకుతిరిగే ఈ దేశంలో కాస్త
ఎడంగానే వుంటూ మాలిన్యంలేని మల్లెపూవులాంటి
మైలపడని అమెరికా తెలుగు తల్లీ చెల్లీ ఆమె!

ఒంట్లో నలతగా వుండి ఓ రోజు వంటచేయలేకుంటే
వంటింట్లోకి బలవంతంగా దూరిన మొగుడుగాడు
కారంఎక్కడ ?కరివేపాకెక్కడ ? ఉప్పెక్కడ?
పప్పెక్కడ? మైక్రోవేవ్ స్విచ్చెక్కడ? అని
పెడబొబ్బలు పెడుతుంటే -
చెప్పేదానికంటే చేసుకుంటేనే మేలని
మంచంమీదనుంచి లేచి వచ్చేస్తే -
"అరెరె! నువ్వెందుకొచ్చావ్? నేచేద్దునుగా"
అని నొచ్చుకుంటూ మెచ్చుకుంటూ
మెచ్చుకుంటూనే నొచ్చుకుంటూ -
సోఫాలో కూర్చుని ఫోనందుకుని
మళ్ళీస్నేహితుల్తో సొల్లికబుర్లకు దిగే మొగుడి
కంట్లో కారంకొట్టి ఓవన్‌లో పెట్టి మూతపెడ్తామా
అంటే -
ఆంధ్రామొగుడు పాపం అర్భకుడాయె !!!

ఓ పూటవంటకింత రాద్ధాంతమా ?
పక్కింటావిడ మొగుణ్ణి చూసినేర్చుకోండి
ఎంచక్కా ఆవిడకు వండిపెడ్తూ
మంచంమీదనుంచి పెళ్ళాం కాళ్ళు
దించనియ్యడంటే -
"అలాగా పాపం ఆవిడేకేం రోగమో యేమో!"
అంటూ జాలి చూపిస్తున్నట్టుగా జోకేసి
అయినా నీకెపుడూ -
'పక్కదానిమొగుడు చక్కగావుంటాడులే' !
అనే మొరటుమాటలతో నోరుమూయించే
మొగుడిగాణ్ణి మొట్టికాయమొట్టాలనిపించినా
పిల్లలున్నారని ఆగిపోయే ఇల్లాలామె !

మొగుడంతటితో ఆగక తాచెడినకోతి
వనమంతా చెడగొట్టిన చందాన,
అమెరికాఆంధ్రులందరికీ తను అత్యవసరపరిస్థితి
ప్రకటిస్తానని -
"అమెరికా ఆంధ్రా మొగుళ్ళారా మేల్కొనండి !
మీమీ యిళ్ళల్లోని పెళ్ళాల అఘాయిత్యాలను
ఎదుర్కొనండి ! యిప్పటికైనా కళ్ళుతెరవండి !
'అ.భా.స.' లో(అమెరికాంధ్రా భార్యాబాధితభర్తల సంఘం')
రేపే మీరు తప్పక మెంబర్లుకండి!
తెలుగు మొగుళ్ళ పౌరుషాలకు మాయని మచ్చలు
మాపక్కింటిలో వుంటున్న సతీవ్రతులు !
వాళ్ళను వెలివేయండి గెలిచేయండి !"
అని నినాదాలు లేవదీస్తుంటే, పక్కావిడ ఎక్కడ
వింటుందోనని నోరునొక్కేస్తే -
వుక్కిరిబిక్కిరయిన మొగుణ్ణి టక్కున
అక్కునచేర్చుకునే అమాయకురాలండీ ఆమె!

'వీకెండ్‌లో పోనీ విశ్రాంతి తీసుకుందామా
అంటే -
"నువ్వొండిన యిడ్లీలు నోట్లోవేసుకుంటేనే
కరిగిపోయాయంట అని చెప్పుకుంటూ
లొట్టలేస్తున్నాడు మా కామేశంగాడు!
నెలరోజులక్రితం నువ్వేసినదోసెలవాసన
నిన్నటివరకూ వాళ్ళింటివరకూ
వస్తుందంటున్నాడు నరశింహంగాడు !
మనగారెలు కోడికూరలోకి ఎంతబాగుంటాయో
అనిగోలెడుతున్నాడు గోవిందంగాడు !"
అని మొగుడంటే -
"పొగిడితే వెంటనే వుబ్బేది మీరుగాని,
నేనూ పిండీ మాత్రం కానే కాదు!
పోనీ మీ తెలుగుతిండి ఫ్రెండుల్ని అడగండి
పొద్దున్నే బాత్‌టబ్‌లో వాళ్ళను నానబెడ్తే
మధ్యాహ్నానికైనా పాపం వుబ్బుతారేమో" !!
అని కసిగా తనలోఅనుకొన్నా -
శనివారప్పూట హత్యలెందుకులేనని
మనసుండబట్టలేక సరే పిలవండంటే -
"పేకాటాడని తెలుగువాడు ఓ పేడివాడు !
అమెరికాలో ఆంధ్రసంస్కృతి వుద్ధరణోద్యమంలో
ప్రథమాధ్యాయమే చతుర్ముఖపారాయణమని,"
శలవులన్నీ పేకాటక్కేటాయించే మొగుడు-ఫ్రెండ్స్‌కు
మధ్యమధ్యలో కాఫీ టీలు అందించటం తోటే
పాపం సరిపోతుందావిడకు వీకెండంతా !!

"నువ్వొచ్చేవరకూ పచ్చిమంచినీళ్ళయినా

## ఛీ,ఛీ.... ఏం మగాళ్ళు!

డ్రైవర్‌ని వెళ్ళిపొమ్మని చెప్పి స్టేషన్ లోపలికి నడిచాను.హాండ్ బేగ్ లో టికెట్ మరోసారి చూసుకుని ట్రైన్ టైము చూశాను అరగంటపైగా-లేటు.విసుక్కుంటూ కాలక్షేపం కోసం ఏదైనా మాగజైన్ కొందామని బుక్‌షాప్‌కు వెళ్ళాను. వీక్లీ ఒకటి. ఒక బిస్కట్ పేకెట్ తీసుకుని బాస్కెట్ లో పడేశాను.

స్టేషన్ అంతా గందరగోళంగా వుంది. అదృష్టవశాత్తు స్టేషన్ చివరగా వున్న బెంచి ఖాళీగా వుంది. పోయి కూర్చుని మాగజైన్ తిరగేస్తున్నాను.

ఒక అయిదు నిమిషాలకు ఒక పెద్ద మనిషి వచ్చి బెంచి ఆ చివరగా కూర్చున్నాడు."ఇంకెక్కడా ఖాళీ లేనట్లు ఇక్కడే కూర్చోవాలా?" అని మనసులో తిట్టుకుని-ఈ చివరకు సర్దుకుని.మళ్ళీ మ్యాగజైన్ లో మునిగిపోయాను.

పేజీ త్రిప్పి చూస్తూ. సర్దుకుని కూర్చుని అతనివైపు చూశాను. ఏదో ఆలోచనలో ఉన్నట్లున్నాడు. బెంచీ మీద వున్న బిస్కట్ పేకెట్ ఓపెన్‌చేసి. ఒక బిస్కట్ తీసుకొని ప్రక్కన పెట్టాను. ఇంకొక బిస్కట్ తీసుకుంటూ యాధాలాపంగా అతనివైపు చూసేసరికి. అతను కూడా బిస్కట్ తింటున్నాడు. అనుమానం వచ్చి మాగజైన్ లోంచి ఓరగా చూస్తున్నాను. అతను మరొక బిస్కట్ తీసుకున్నాడు.

"ఛీ! ఛీ! ఈ మగాళ్ళ బుద్ధులన్నీ యింతే!" అని మనసులో తిట్టుకుంటూ మరొక బిస్కట్ తీసుకున్నాను ఇంకా ఒక బిస్కట్ మాత్రమే వుంది. ఏమి చేస్తాడో అని. మాగజైన్ చూస్తున్నట్లు నటిస్తూ ఊపిరి బిగపటి చూస్తున్నాను. సగం ముక్క విరిచి తీసుకొని మిగతా సగం ముక్క [వున్న [పాకెట్‌ను కొద్దిగా నా ముందుకు తోశాడు.

ఇంతలో ట్రైన్ వచ్చి ఆగింది. ఛీ! ఛీ! అనితిట్టుకుంటూ వడివడిగా అడుగులేశాను. నా కంపార్ట్‌మెంట్ వెదికి సీటు చూసుకుని స్థిమితపడేసరికి ట్రైన్ బయలుదేరింది.

మాగజైన్ బాస్కెట్‌లో పడేద్దామని తెరిచేసరికి అందులో బిస్కట్ పేకెట్ వుంది.

అప్పుడనిపించింది "ఛీ! నాకిదేం బుద్ధి" అని.

(ఒక ఇంగ్లీష్ జోక్ ఆధారంగా)

—స్వామి

---

సెట్‌లో నిర్మాత దిగులుగా వుండడం చూసి ప్రాణ్ కారణమేమిటని అడిగాడు.

"ఏం చెప్పమంటారూ? ఈ పూట ఎయిర్ కండీషన్డ్ మేకప్ రూమ్ ఇవ్వలేదని హీరోయిన్ అలిగి వెళ్ళిపోయింది. ఇంతకీ ఆమెను వెండితెరకి పరిచయం చేసింది ఎవరో తెలుసా? నేనేనండీ!" అన్నాడు నిర్మాత.

వెంటనే ప్రాణ్ "ఆమెకు ఎయిర్ కండీషన్డ్ మేకప్ రూమును పరిచయం చేసింది కూడా మీరేకదా! అంచేత ఆమెను ఆడిపోసుకున్నందువల్ల ప్రయోజనమేమీ లేదు" అన్నాడు.

ముట్టుకోలేదు ఒట్టు! నామాటనమ్ము!" అని
ఆఫీసునుంచి అపుడేవచ్చిన ఆయిల్లాలితో
మొగుడంటే- అంత అపురూపంగా చూసుకునే
మొగుడుదొరికాడని మురిసిపోతూ అతగాణ్ణి
వాటేసుకున్నామె -
ఎక్కిళ్ళతో ముక్కుతున్న మొగుడికి మంచినీళ్ళు
పట్టుకుని తాగడాన్కి బద్ధకమని తెల్సినపుడు
ఆ కుర్చీమీదే కూర్చోబెట్టే వాళ్ళాయనను
నాలుగు గుద్దులు గుద్దాలనిపించిదప్పుడే ఆవిడకు!

సుజీ పార్టీకి వస్తారుగా ప్రెజెంట్ తప్పక
తీసుకురండేం అనిచెప్పినపుడు -
పదేళ్ళపిల్ల పుట్టినరోజుకి మేరేజ్‌ఏనవర్సరీ
గిఫ్టుకొనుక్కొచ్చిన మతిమరుపుమొగుణ్ని
కట్టుకున్నందుకు ఖర్మ అని తలకొట్టుకుని
అంతలో -
"మీరునాకు దొరకడం నిజంగా నాఅదృష్టం"
అనిఅపుడపుడూ మంచంమీద పొర్లుతూ దొర్లుతూ
అనడం గుర్తొచ్చి -
నాలిక్కరుచుకుని కోపం దిగమింగుకుని
తను తయారై, ఆ మహాబద్ధకస్తుడిద్దరి పిల్లల్నీ
ముస్తాబుచేసి అంతటితో ఆగక
ముద్దులమూడో సంతానం పాపం ఆయనగార్నీ
సాగదీసి సింగారించి కార్లో కూర్చోబెడ్తే -
ఆవలించి "నాకు నిద్దరొస్తుంది నువ్వే కారుతోలు"
అని ఆయనగారన్నపుడు, సీట్లోవాలిపోయిన
మొగుణ్ణి ఒళ్ళోకి తీసుకుని వరాలడగకుండా
అమెరికాలో రథాలను నడిపే
కలియుగ కైకేయి ఆమె!
ఇండియాలోని పిల్లల్లా మేము మిమ్మల్ని
మన్నించకపోయినా మాబిల్లులన్నీ మాత్రం
చెల్లించడం మాత్రం మర్చిపోకండేం అని
అమెరికా-తెలుగు సంకరజాతి సంస్కృతిలో
పెరుగుతున్న పిల్లలంటుంటే -
మంచిని ఏరిపారేస్తూ, చెడ్డను చేర్చుకుని
పేర్చుకుంటూ పోతున్న బిడ్డలతో, రెండు
సంస్కృతుల సంగమంలో
మంచినే మనం వుంచుకోవాలని దాన్నేమనం
పెంచుకోవాలని, ఎదిగిన పిల్లలకు ఎలాచెప్పాలో
తెలియక ఆ తల్లి తల్లడిల్లుతుంటే -
ఇంట్లో సమస్యలన్నీ కట్టుకున్నదాని కొదిలేసి
ప్రతీ అరగంటకు 'సి.ఎన్.ఎన్' లోని ప్రపంచ
సమస్యలకు పరిష్కారంచూపించేస్తున్న మొగుణ్ని
గృహబహిష్కారం చేయడాన్కి బహు మొహమాటం
పడుతున్న ఆ గృహిణి !
ఈ అమెరికాలోని ఆంధ్రాఅలివేణి!

-విప్పుళ్ళ సూర్యప్రకాశరావు
మోర్గాన్‌టౌన్

[ఇది నేను యింతకు ముందు రాసిన "అమెరికా తెలుగుతండ్రుల .......కమనీయ బాధలగాథావళి! "కి ప్రతిక (తెలుగుజ్యోతి, ఫిబ్రవరి, 1992). నా కలానికి రెండువైపులా పదునున్నదని (?) చెప్పడంకోసం కాదు నేనిది రాసింది. అమెరికాంధ్రనారీమణులకున్న బొమ్మాబొరుసుకి ఒకే నాణ్యత వున్నదని, వుండాలని చెపుతూ మిమ్మల్ని నవ్వించాలని చేసిన చిన్ని నా ప్రయత్నమిది. -రచయిత]

## మంచి పాలు

భగీరథ ప్రయత్నం చేసి
క్షీర సాగరాన్ని యిలకు తరలిస్తాను
డయిరీ డెవలెప్‌మెంట్ వాళ్ళు
బ్రహ్మతో మొరబెట్టుకుని
నా తపోభంగానికి
ఊర్వశిని పంపినా సరే.
బుద్ధిగా మంచి పాలు పోసినా సరే।

—భార్గవి పి. రావు

## త్యాగరాజ కీర్తన

### నాటకురంజి – ఆదితాళము

ప॥ మనసు విషయ నట విటులకొసగితే,
మా రాముని కృపకల్గునో మనసా ...॥మ॥
అ.ప.॥ తన తలుపు తీసిపెట్టి ఒకరింటికి
తా కుక్కలతోలు రీతి గాదో ...॥మ॥
చ॥ తవిటికి రంకాడబోతే
కూటి తపిల కోతి కొంపోయినటుగాదో
చెవిటికి ఉపదేశించినటుగాదో
శ్రీ త్యాగరాజనుతుని దలంచక ...॥మ॥

అంతరంగసాధనమైన మనసు బాహ్యములైన విషయేంద్రియములకంటే భగవంతునికి సన్నిహితమైనది. అట్టి మనస్సు శబ్దాది విషయములనెడి నటులకు, విటులకు వశముచేసినచో మా రాముని కృప కలుగనేరదని లోకసహజములైన ఉదాహరణములతో ఇందు నిరూపించినారు. లోకమందు శబ్దము, స్పర్శ మొదలయినవి శరీరధారులకు సహజము. ధర్మము, నీతి దైవమునకు ఇష్టము. మనస్సునకు భర్త జీవము. భగవంతునియందు అంతర్యముగా అధిష్ఠానమైనవాడు భగవంతుడు. భగవంతుడు ఇచ్చిన భోగభాగ్యములను అనుభవించుట, దైవమేలేదు అనేవారి మాటలు న్యాయముగాదు కాదా! అట్టి అవివేకులను నటవిటులతో పోల్చిచెప్పినారు.

తన స్వత్వమును కాపాడుకొనుటయే గదా వివేకలక్షణము దానికి ఉపమానముగా –– " ఒక ఇల్లాలు తన ఇంటి తలుపును తెరచిపెట్టినట్లు గుర్తించక, ఎదురింటివారికి సహాయము చేయుట దోషము కాకున్నను, తన వాకిలిలో కుక్కలు జొరపడుట అవివేకలక్షణముగదా! ఇట్లే ఒక పడుచు తన పశువులకాపూట తవుడు లేదని చింతించి, తన పొరుగింటికి వెళ్ళి అడుగబోయినదటు. ఆ ఇంటివాడామెతో సమయము చిక్కినదని సరసములాడుట ఆరంభించినాడుట. ఈమెయు వెంటనే కాదనలేక తనకు తవుడు ఇచ్చునను ఆశతో వాని వాకిట రంకాడబోయినది. ఇంతలో తనకై వండుకొన్న కూడి తప్పాలా, అన్నం గిన్నెను కోతి వచ్చి ఎత్తుకుపోయినదట. " పై యుపమానము నటునకు, రెండవ యుపమానము విటునకు సరిపోయినది. ఆపై చెవిటికి ఎంత ఉపదేశించిననూ వినబడనట్లు, నీ మనస్సు అన్యాయత్తమైనప్పుడు, అనగా అంతరంగ సాధనకు సక్రముగా లేనప్పుడు, బాహ్యాడంబరములు ఏ విధమైన ప్రయోజనములేదు. ఈ కీర్తన లోకసహజమైన సామెతలలో వివరించినారు. కావున మానసిక శుద్ధి అన్ని కార్యములందును ఉత్తమ ఫలితము ఇచ్చునని శ్రీ త్యాగరాజస్వామివారు వివరించి చెప్పినారు.

— రాణి అంబారావు
*Flushing, NY*

# UDUPI

Authentic Indian Vegetarian Cuisine

*A Full Service Restaurant*



1380 Oak Tree Road, Iselin/ N. Edison, NJ 08830

**Tel: (908) 283-0303 / Fax: (908) 906-6608**

## Catering Plan For Only $6.75 per person

(minimum 25) to include the following: (for a limited time only)

### APPETIZERS
(Select One)

- Samosa (1)
- Mixed Pakora (2)
- Green Chilli Pakora (1)
- Idly (1)
- Medhu Vada (1)

Sambhar or Green Chutney

### MAIN COURSE CURRIES
(Select Two)

- Alu Mater
- Chana Masala (Chole)
- Alu Gobhi (seasonal)
- Bhindi Masala (seasonal)
- Mutter Paneer *
- Palak Paneer *
- Jal-Farezi
- Vegetable Korma
- Bengan Masala
- Malai Kofta
- Shahi Paneer *
- Rajma
- Dum Aloo

* 50 ¢ extra

### VEGETABLE PULLAV & ROYAL DAL

### INDIAN BREADS
(Select any combination - One per person)

- Naan
- Plain Paratha
- Poori

### DESSERTS
(Select One)

- Ras Malai (1)
- Gulab Jamun (1)
- Payasam / Kheer
- Gajar ka Halwa

### MAKE YOUR OWN CUSTOM MENU (Per Person)

**To the above price add:**

| | |
|---|---|
| Additional Appetizer | 65¢ |
| Additional Curry | $1.35 |
| Additional Paneer Curry | $1.85 |
| Additional Desserts | 65¢ |
| Additional Bread | 75¢ |

For Further details contact: Kusum Jain

- All Prices are based on Pick-Up at Udupi. Delivery is available upon request.
- 50% advance and five (5) days notice required.
- Addition or deletion is allowed three (3) days prior to pickup date only.
- Jain Food is available without Onion & Garlic upon request.
- Prices are subject to change without notice.
- We also prepare Dosa or Uthappam at your premises.
  Rates: $100 Setup charge
  $20/Hr for cook and help (Minimum 2 hrs.)
  $2.00 / Dosa or Uthappam

**MATRIMONIALS....AUGUST 1992**

**M92063003:** Correspondence invited from Andhra Brahmin girls for M.B.A., M.S., 5'7", 35 yrs. old, expecting greencard in few months. Pl. call (203) 445-6983.

**F92063703:** Telugu parents from Kapu community seeking suitable match, below 30 yrs. preferably working orstudying medicine or engg. for their daughter aged 24, ht 5'5", Permanent Resident of US studying BS. Send particulars with phot to Sekhar, 64 Cooks Ct., Waterford, NY 12188.

**F92063803:** Brother invites alliance from doctors for his 24 yrs. old sister working as a senior consultant (Computer Professional) Pl. contact (216) 779-4963 or (614) 864-7252 .

**F92063903:** Correspondence invited for sister, Andhra Brahmin, 29, extremely beautiful, widow with daughter age 5, prospective immigrant, computer background, no bars. Pl. write to following address.

**F92064003:** Alliance invited from well settled Green Card Arya Vysya boy for a well settled girl with canadian citizenship. Graduate of Accounting. Attractive, fair, age 27yrs. ht. 5'5", Swagotram-Mashantakual. Please call or fax:Tel 971 - 4- 281595, Fax: 971-4-273475. Dr. S.K. Ramesh, P.O. Box 4545, Dubai, UAE

Parents invite correspondence from brahmin professionals for their daughters

**F9206413:** 23yrs, Graphic Arts BS, citizen.

**F9206423:** 22 yrs. Masters with English as Special language. Pl. call (203) 562-6399.

**F9207432:** Alliance for a fair, slim,42, never married Telugu Brahmin Niyogi professional. Approved fpr PR. Only Hindu CIT/PR professionals to apply. Pl.w.t. Anasuya Saidapet, 200 Beech Apartments #13, Auburn, AL 36830-7330

**F9207442:** Groom for Dravida Brahmin Bride (34 yrs.), educated, social mixer, home loving, Subsects no bar. P.w.r.t address below.

**F9207452:** Groom for a 25, MD (OB & G) DGO, in Bombay, Fair, Slim, 5'4", Bharadwajasa Niyogi, w.t. address below.

******************************

Matrimonial enquiries and Info. 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of1 batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

| FCNR Accounts | NRE Accounts |
|---|---|
| 1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥ | 1. Interest rate up to p.a. for deposits depending upon the period of deposit. |
| 2. Deposit will be free from fluctuations in the rate of exchange. | 2. Various schemes available to suit individual needs. |

• Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**

(A Government of India Undertaking)

1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550




• **22 kt. GOLD SETS**

**EXCLUSIVELY DESIGNED**
**With.**

- **Precious & Semi Precious Stones**
- **Ear Rings, Rings, Bangles,**
- **Bracelets, Pendants, etc.**
- **Both South & North Indian Designs.**

**24 kt. GOLD BANGLES,**
**•CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
**(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.**

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue (908) 396-4860 25 Mechanic Street
Edison, NJ 08820 (908) 530-9312 Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**




పువ్వులు!

ఎక్కడ చూసినా పువ్వులే!

గులాబీ పువ్వులు! ముళ్ళు లేని గులాబీలు.

నేలంతా పరచిన గులాబీల మీద మొదటి అడుగువేశాడు.

అనుకున్నాడూ, "ఆ అనుభవం అహ్లాదకరంగా వుంటుంది! అద్భుతంగా వుంటుంది! స్వర్గతుల్య ప్రపంచంలో విహారంలా వుంటుంది."

కాని, అతని ఆలోచనలు తారుమారయ్యాయి.

పువ్వుల మీద కాలు మోపగానే కాళ్ళు కాలినట్లనిపించింది. గులాబీల మీద కాకుండా నిప్పుల మీద నడిచినట్లుగా అనిపించింది. అయినా అతను వెనుకడుగు వెయ్యలేకపోయాడు.

మరొక అడుగు ముందుకేశాడు.

గులాబీల రేకులు ముళ్ళలాగా గుచ్చుకున్నాయి.

అతని మనసు బాధగా మూల్గింది!

అతనికి తను రోజూ నడిచే పూలబాట గుర్తుకొచ్చింది!

నిప్పులు చెరుగుతున్న ఎండలో కంకర రాళ్ళు గుచ్చుకునే ఆ బాట!

అరికాళ్ళు — బీటెచ్చిన గ్లాసులా, బీడుపడిన నేలలా, చెట్టు కూలిన మోడులా — ఆ బాట మీద నడిచేవి.

తలమీద కట్టెల మోపును ఆ శరీరం మోస్తూ వుంటే, ఆ శరీరాన్ని ఈడ్చుకుంటూ ఆ కాళ్ళు భారంగా అడుగులు వేస్తుండేవి.

కన్నీళ్ళు ఇంకిన ఆ కళ్ళు ఈ పూల బాట వంక ఆశగా చూస్తుండేవి! ఆ బాట మీద తనెప్పుడు నడుస్తాడో!

ఆ రోజు రానే వచ్చింది!'

కాని, ఈ కొత్త అనుభవం మాత్రం అతను ఆశించిన దానికి వ్యతిరేకంగా వుంది!

అతని చూపు వెళ్ళినంత మేర ఎర్రగానే వుంది. రక్తం ఎరుపు. గులాబీలు ఎరుపు. అతడు తన అరికాళ్ళను చూసుకున్నాడు. అవీ ఎర్రగా మారాయి.

మరొక అడుగు ముందుకేశాడు.

కాలుతున్న అరికాలును మంచుగడ్డ మీద పెడితే ఎలా వుంటుందో అలా వుంది. ఒక్క అంగలో దాటి కుడికాలి మీద నుంచున్నాడు. కాళ్ళు కోసుకుపోతున్నాయి.

అతని కళ్ళలోంచి కన్నీటి చుక్కలురాలాయి. అతనికి ఆశ్చర్యం వేసింది. కన్నీళ్ళు ఇంకి పోయిన తన కళ్ళల్లోంచి కన్నీరు ఉబికి రావటం! ఆశ్చర్యమే మరి! అయినా, సాహసించి మరొక అడుగు ముందుకేశాడు. భరించలేని బాధ కలిగింది! ఛీ! పాడు పువ్వులు!

అతని సహనం అయిపోయింది. మరొక అడుగు ముందుకెయ్యడానికి సాహసించలేదు. మిగతావాళ్ళు మాత్రం అలవాటు ప్రకారం పూలబాట మీద నడుచుకుంటూ వెళ్తున్నారు. అతను మాత్రం లాగే వెనుతిరిగి వచ్చేశాడు.

పాడు బాట! పూల బాట!

అతనికి పూలబాట మీద నడుద్దామని ఒకప్పుడు అనుకున్న తన మీద తనకే కోపం వచ్చింది! ఈ పూలబాటమీద పరచిన పువ్వులు ఏమిటి? అణగారిన హృదయాలు? పరిమళ రాహిత్యపు సౌందర్యాలు? ఈ గులాబీలు ఎలాంటివి? హృదయాలలో తన ముళ్ళను గుచ్చి, రక్తాన్ని గ్రహించి, ముళ్ళను మాత్రం విడిచినది. అందుకే ఈ ఎరుపు! ఛీ! పాడు గులాబీలు! అతనికి పరిమళరహిత పువ్వులు, శ్రమరహిత ఫలితం, బాధ్యతారహిత జీవితం అంటే అసహ్యం.

అతడు రోజూ నడిచే బాట మీద నడవసాగాడు.

ఎప్పటిలా ఎండ నిప్పులు చెరుగుతోంది. కంకర రాళ్ళబాటలోనూ మార్పులేదు. అయితే అతని మనసు మాత్రం మారినట్టుంది. అతనికీ నడక ఇక అహ్లాదకరంగా వుంది. నెత్తి మీద కట్టెల మోపు బరువుగా తోచడం లేదు!

అంకితం

స్వర్గీయ గుడిపాటి వెంకటాచలంగారి స్మృతికి!

---

పశ్చిమ జర్మనీలో తయారైన ఒక వెంట్రుక వాసి పరికరాన్ని అభిప్రాయం నిమిత్తం అన్ని దేశాలకు పంపించి, ఎవరికి తోచినది వారిని రాయమన్నారట. బ్రిటిషర్లు దానికి ఒక నట్టు తయారు చేశారు. అమెరికనులు దానికి ఒక బాక్సు తయారుచేశారు. ఫ్రెంచివారు దాని సౌందర్యం అభివర్ణించారు. జపాన్‌వారు 'మేడ్ ఇన్ జపాన్' అని అలాంటిదే చేసి పంపారట.

—అమ్మాజీ, దుబెయ్

ఒక బహిరంగ సభలో పరాంకుశం అదేపనిగా యిసుకచల్లుతూ వుండటం చూసి, ఇద్దరు పెద్దమనుషులు అతనిని పట్టుకు దండించారు.

పరాంకుశం చెప్పుకున్నాడు: 'ఇది చాలా అన్యాయమండి - ఇసుకవేస్తే రాలనంత జనం వస్తారు మా సభకు, అని ఆ పార్టీవారు చెబుతూవుంటే, టెస్ట్ చేస్తున్నానండి.'

—వి రామమోహన్, నెల్లూరు-2

# కర్తవ్యం

– మణి బొంతల, Nevada, IO

సుధా ఒక్కతే Embassy Suites private dining hall లో కూర్చోని కాఫీ తాగుతూ గతాన్నంతా నెమరువేసుకుంటూ కూర్చుంది. సుధా, మధూ అమెరికా వచ్చి 24 సంవత్సరాలయింది. మధూగారు మిన్నసోటా, మినియాపొలిస్ సబర్బ్సులో పేరుమోసిన సర్జన్. పెళ్ళి అయి పాతికసంవత్సరాలు అయింది కనుక 25th Anniversary జరుపుకోవటానికి ఉహోదితిశ ఖింళిఘకి వచ్చారు. సుధ కోరిక ఆరోజన్నా వాళ్ళాయనకి ఎమర్జన్సీలు రాకుండా dinner మధ్యలో disturbance లేకుండా, ఇద్దరూ కలసి భోజనంచేయాలని.

సుధా, మధూ లిద్దరూ హోటల్ లోపలకొచ్చి drinks order ఇచ్చారు. ఇద్దరూ నవ్వుకుంటూ drinks త్రాగటం మొదలెట్టారు. ఇంతలోకి సుధా భయపడినట్లే మధూకి హస్పటల్ నుండి ఫోన్ కాల్ వచ్చిందని waiter వచ్చిచెప్పాడు. సుధాకి అక్కడికక్కడే కళ్ళమ్మటి నీళ్ళు తిరిగినయ్యి, special occasions అప్పుడు కూడా కలసి భోజనంచేయకుండా ఏమిటి అని. మధూకి కూడా సుధాని అలా ఒంటరిగా వదలివెళ్ళాలంటే బాధగానేవున్నది, కానీ solo practice coverage దొరకటం కష్టం competition పెరిగిపోతుంది – వెళ్ళక తప్పదు. హాస్పటల్ దగ్గరే కనుక ఎంత, అరగంటలో వచ్చేస్తా సుధా, నా favorite dinner నీకు తెలుసు కదా! ఇంతలోకి dinner order ఇవ్వు తొందరగావచ్చేస్తాను అని చెప్పివెళ్ళారు. సుధా O.K. అని ఎంతో బాధగా ఇష్టంలేకుండానే Goodbye చెప్పింది.

ఏమిటో పెళ్ళయినప్పటినుండి ఇంతే, అలవాటుపడిన ఒంటరితనమే అయినా, ఈ రోజేమిటో బాధగా వున్నది. పిల్లలు ఇంట్లో వున్నప్పుడు busyగా సరిపోయేది. ఇప్పుడు పిల్లలు ముగ్గురు పెద్దవాళ్ళై వేరే స్టేట్స్‌లో దూరంగా కాలేజీలకి వెళ్తున్నారు. పిల్లల్ని ఈ weekend ఇంటికి రమ్మంటే వాళ్ళు finals ముందు రావటానికి వీలుకాదని చెప్పారు. ఎప్పుడూ strongగా, controlలో వుండేదాన్ని, ఈరోజు ఇంత weakగా ఆలోచిస్తున్నానేమిటి అని సుధా ఆలోచనలు పాతికేళ్ళు గతంలోకి పోయినాయి.

పాతికేళ్ళక్రితం సుధా B.A. final yearలో వున్నది. 19ఏళ్ళ సుధా అప్పుడే గుంటూరు womens college నుంచి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో తాతయ్యగారు, నాయనమ్మ, అమ్మ, నాన్నగారు, అన్నయ్య, వదిన, చెల్లెళ్ళు, పనివాళ్ళు అందరూ హడావుడిగా వున్నారు. ఏమిటి విశేషమని ఎవరినడిగినా, త్వరగా రెడీ అవ్వు, వాళ్ళు వచ్చేవేళ అయిందని చెప్పారు. ఎవరంటే పెళ్ళివారన్నారు. M.A. పూర్తి చేసేదాకా పెళ్ళి చేసుకోనని కుండబద్దలు కొట్టినట్లు చెప్పినందున, ఎవరూ తనకీవిషయం ముందుచెప్పలేదు. ఏమైనా త్వరగా కానీ, కానీ అంటూ ఇల్లంతా అలంకరిస్తూ, చాలాసంతోషంగా వున్నారు. మా అమ్మ మెల్లగా నాగదిలోకి వచ్చి ఇప్పుడు పెళ్ళిచూపులకి వచ్చే అబ్బాయి డాక్టరు, మంచి అబ్బాయి, బాగున్నాడు, వచ్చేనెలలో అమెరికా వెళ్తున్నాడని నాన్నగారు చెప్పారు. అబ్బాయి అమ్మ, నాన్నగారు బాగా పెద్దవాళ్ళు కావటాన, పెళ్ళిచేసుకోకుండా వెళ్తే అక్కడ తెల్లమ్మాయిని చేసుకుంటాడని భయపడి, పెళ్ళికానిదే అమెరికా వెళ్ళనివ్వమని కండిషన్ పెట్టారుట. వాళ్ళ తల్లి, తండ్రులు పెట్టిన కండిషన్‌వలన మనసంబంధం చూడటానికి ఒప్పుకున్నాడు. లేకపోతే అమెరికానుండి వచ్చేదాకా పెళ్ళిచేసుకునే వుద్దేశ్యం లేదుట.

నాన్నగారు నాగదిలోకి వచ్చి పెళ్ళి వాళ్ళనితీసుకురావటానికి మన డ్రైవరుకి కారిచ్చి పంపాను, అరగంటలో వాళ్ళువస్తారు కానియ్యండి, అని పనివాళ్ళమీద పెత్తనం చేస్తూవెళ్ళారు. ఇంత హఠాత్తుగా ఇలా జరుగుతుందని కలలోకూడా అనుకోలేదు. ప్రొద్దున్న కాలేజీకి వెళ్తుంటే అమ్మ పిల్చి ఈవేళ ఏ friend ఇంటికివెళ్ళకుండా, సాయంత్రం కాలేజీకాగానే పెందలాడే ఇంటికి వచ్చెయ్యంటే, ఏమన్నా సినిమాకెళ్ళే program వుండి అమ్మ అలా చెప్పిందేమోనని అనుకున్నాను. ఇవ్వాళ కాలేజీ lunchtimeలో కూడా arranged marriages, అమెరికాలో జరిగే love marriagesని గురించి మాట్లాడుకున్నాము. అమెరికాలో అయితే మన ఇష్టం వచ్చిన వాళ్ళని మనమే చేసుకోవచ్చు అని నవ్వుకున్నాము. పనిమనిషి వచ్చి అమ్మాయిగారూ, అమ్మగారు మీకు ఈ గులాబీపువ్వు ఇవ్వమన్నారు అని అక్కడేవున్న టేబుల్‌మీద పెట్టేదాకా ఈలోకంలోకి రాలేదు. గులాబీపువ్వు పెట్టుకొని అద్దంలో మరొకసారి మొహంచూసుకొని అందంగానే వున్నాను అని తృప్తిగా నవ్వుకొని అద్దం ప్రక్కనేవున్న కుర్చీలో కూర్చున్నాను. ఊరికినే అలా wait చేస్తూ కూర్చుంటే కొంచెం nervousగా వున్నది. nervousnessకి తోడు ఎన్నెన్నో ఆలోచనలు నెట్టుకొస్తున్నాయి. ఒకవేళ వచ్చే డాక్టరు నన్నునచ్చితే, అమ్మని, నాన్నగారిని, మిగత familyని, friendsని వదలి అంతదూరంలోవున్న అమెరికావెళ్ళి వుండగలనా! అని అనిపించింది.

ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే సడన్‌గా కారు ఆగినచప్పుడు విని, కిటికిలోనుండి బయటకి చూసాను. గేటు దగ్గర కారులోనుండి పెళ్ళికొడుకు, వాళ్ళ అన్నయ్య, వయస్సు మళ్ళిన తల్లి, తండ్రి లోపలికి వస్తున్నారు. అందరూ లోపలకివచ్చి కూర్చొని కాసేపు మాట్లాడుకున్నాక, నన్ను పిల్చి అందరికి కాఫీ ఇచ్చిరమ్మన్నారు. డాక్టరు మధూగారికి కాఫీ ఇస్తుంటే నన్నుచూసి నవ్వారు. ఎందుకంటే నేను మేడమీదనుండి వీళ్ళని చూసేటప్పుడు సరిగ్గా తనుకూడా అప్పుడే పైకి చూసారు. బహుశా నేను అంత క్యూరియస్‌గా తొంగి చూడడం గుర్తుకివచ్చి నవ్వివుంటారు.

మధూకి 25ఏళ్ళు, M.S. పూర్తిచేసారు. అమెరికా వెళ్ళి సర్జరీలో ట్రైనింగ్ పూర్తిచేసి 5ఏళ్ళ తరవాత ఇండియా వస్తారుట. కాఫీ త్రాగగానే వెళ్ళొస్తామని లేచారు. ఏసంగతి ఆలోచించుకొని రెండురోజుల్లో ఫోనుచేస్తామన్నారు.

వాళ్ళు వెళ్ళగానే మాయింట్లో అందరూ నాచుట్టూ మూగారు. అబ్బాయి నచ్చాడా? కుర్రాడు కాలేజీ ఫస్టు వచ్చాడు, చాలా బుద్ధిమంతుడు, నచ్చితే పది రోజుల్లో మంచి లగ్నం వుంది, నీయిష్టం బాగా ఆలోచించుకో, నువ్వు మొదట్నుండి చాలా అదృష్టవంతురాలివి. వాళ్ళంతట వాళ్ళే మనసంబంధం అడిగివచ్చారు. కాళ్ళదగ్గరకి వచ్చిన సంబంధం కాశీకివెళ్ళినా దొరకదు, అని మావాళ్ళు నన్ను వూపిరి తిప్పుకోనియ్యకుండా మాట్లేడుస్తున్నారు. మా family అంతా నన్ను ఇట్లా హడావిడి పెట్టేస్తుండగానే ఫోనుమోగింది. నాన్నగారు రిసీవరు తీసుకున్నారు. అవతలనుండి మధూగారి అన్నయ్య మాట్లాడుతున్నారు. మా తమ్ముడికి మీ అమ్మాయి నచ్చిందట. మీ అమ్మాయికి, మీకు మా సంబంధం నచ్చితే మాకేమి అభ్యంతరము లేదు మామయ్యగారూ అని మా నాన్నగారితో వరస కూడా కలిపి ఫోను పెట్టేరు. నాకుకూడా అబ్బాయి నచ్చాడుకాని, అబ్బాయి నన్ను నచ్చాడా, మా నాన్నగారి హోదాని నచ్చాడా అని అనుమానం వచ్చింది. ఈ సమస్యని గురించి ఏమి తేల్చుకోలేని పరిస్థితిలో సలహాకోసం మా best friend ప్రసన్న దగ్గరికి వెళ్ళివస్తానని అమ్మతోచెప్పి ప్రసన్న వాళ్ళఇంటికి వెళ్ళాను. నా అనుమానం ప్రసన్నతో చెబితే అమెరికావెళ్ళే అబ్బాయికి మీ డబ్బుమీద ఎందుకు ఆశపడతాడే, నిన్నే నిజంగా నచ్చివుంటాడు, పిచ్చి ఆలోచనలేమి పెట్టుకోకుండా అబ్బాయి నచ్చితే పెళ్ళికి ఒప్పుకో అని, states వెళ్ళే chance ఎంతమందికి వస్తుంది అని చిన్నlecture ఇచ్చింది. ఇంటికివచ్చి అమ్మ, నాన్నగారితో ఆ సంబంధం ఇష్టమేనని చెప్పటం, పదిరోజుల్లో పెళ్ళిలగ్నాలు పెట్టుకోవటం, పెళ్ళవటం అంతా ఒక కలలాగ జరిగిపోయింది. Friends అంతా డాక్టరు మొగుడు, అమెరికా ప్రయాణం ఎంత అద్రష్టవంతురాలవే అని తెగపొగిడేసారు.

పెళ్ళయిన 20రోజులకి మావారిని అమెరికా పంపటానికి అందరం మద్రాసువెళ్ళి sendoff ఇచ్చివచ్చాము. అమెరికాలో settle అయినాక వీలుచూసుకొని ఇల్లు అద్దెకి తీసుకొని, నన్ను పిలిపించుకుంటానన్నారు.

